# మండే వేసవిలో..
# చల్లని గ్రీన్ ప్రాపర్టీ షో

- హైదరాబాద్ వేదికగా రెండో గ్రీన్ ప్రాపర్టీ షో
- ఈ నెల17న ప్రారంభం కానున్న హరిత స్థిరాస్తి ప్రదర్శన

వివరాలు రియల్ టాక్ 4లో






www.vishalabharati.com
epaper:vishalabharati.com

ఆదివారం, 05.05.2024
హైదరాబాద్
సంపుటి: 2, సంచిక: 204

# విశాల భారతి
తెలుగు దిన పత్రిక






# కేసీఆర్.. కేంద్రంలోని ఏ సంకీర్ణంలో చేరతారు?

- బీఆర్ఎస్, బీజేపీ రెండు ఒక గూటి పక్షులే
- పంద్రాగస్టులోగా రైతు రుణమాఫీ అమలు
- సిద్ధిపేటకు పట్టిన హరీశ్‌రావు శనిని వదిలిస్తం
- తెలంగాణకు బీజేపీ చేసింది నిజంగా గాడిద గుడ్డే
- రాజ్యాంగాన్ని మార్చేందుకు మోదీ కుట్ర
- దేశాన్ని నియంతలా పాలిస్తున్న మోదీ సర్కారు
- బీజేపీ చేసిన అన్ని చట్టాలకు బీఆర్ఎస్ మద్దతు
- కాంగ్రెస్‌ను అడ్డుకునేందుకు కేసీఆర్, మోదీ కలిసి కుట్రలు
- గుజరాత్‌ను ఓడిద్దాం.. తెలంగాణను గెలిపించుకుందాం
- రైతు భరోసా ఆగిపోయిందని కేసీఆర్ దుష్ప్రచారం
- రాహుల్‌గాంధీని ప్రధానిగా చూడాలని ప్రజల ఆకాంక్ష
- ప్రచార సభల్లో సీఎం రేవంత్ రెడ్డి ధ్వజం

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

కేంద్రంలోని ఏ సంకీర్ణంలో చేరతారో కేసీఆర్ చెప్పాలని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ఖమ్మం, పాలమూరు, సికింద్రాబాద్ లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కొత్తగూడెంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడారు. కేసీఆర్.. బీజేపీలో చేరతారని మేం మొదటి నుంచి చెబుతున్నాం. కేంద్రంలో బీజేపీ చేసిన అన్ని చట్టాలకు బీఆర్ఎస్ మద్దతిచ్చింది. కాంగ్రెస్‌ను అడ్డుకునేందుకు ఆ రెండు పార్టీలు కలిసి కుట్రలు చేస్తున్నాయి. గుజరాత్‌ను ఓడిద్దాం.. తెలంగాణను గెలిపించుకుందాం రండి. రైతు భరోసా ఆగిపోయిందని కేసీఆర్ దుష్ప్రచారం చేస్తున్నారు. ఈ నెల 9 లోగా ఒక్క రైతుకైనా బకాయి ఉంటే క్షమాపణ చెబుతా. పంద్రాగస్టులోగా రైతు రుణమాఫీ అమలు చేసి హరీశ్‌రావు నోరు మూయిస్తాం అని అన్నారు.

## ప్రధానిగా రాహుల్ గాంధీ.. ప్రజల ఆకాంక్ష

రాహుల్‌గాంధీని ప్రధానిగా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు. కేసీఆర్ వైఖరిని ఖమ్మం జిల్లా ప్రజలు ముందే పసిగట్టారు. అందుకే 2014, 2019, 2023లో బీఆర్ఎస్ దూరం పెట్టారు. ఇక్కడి ప్రజలు చైతన్యవంతులు.. ముందుచూపు ఎక్కువ. పదేళ్ల పాటు తెలంగాణకు ద్రోహం చేసింది బీజేపీనే. ఈ పదేళ్లలో రాష్ట్రానికి ఒక్కటైనా ఇచ్చారా? రాజ్యాంగాన్ని మారుస్తామని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శే చెప్పారు.

మిగతా 2లో

## కాంగ్రెస్ ఆమెకు ఏం అన్యాయం చేసింది

**ఈ పాలమూరు బిడ్డను సీఎం పదవి నుంచి దించడానికి ఢిల్లీ నుంచి బయలుదేరారు. ఇంకొందరు శత్రువు పంచన చేరి మనల్ని ఓడించాలని చూస్తున్నారు. డీకే అరుణ కాంగ్రెస్‌ను ఓడించాలని చెబుతోంది. కాంగ్రెస్ ఆమెకు ఏం అన్యాయం చేసింది. గద్వాలకు ఎమ్మెల్యేగా చేసినందుకా? ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిని చేసినందుకా? అరుణకు ఇంత పేరు తెచ్చిపెట్టింది కాంగ్రెస్ కాదా? మాదిగల ఏబీసీడీ వర్గీకరణ కోసం ఢిల్లీలో మాట్లాడేవారు ఉండాలంటే వంశీ గెలవాలన్నారు. ముదిరాజ్ సోదరులను బీసీ డీ నుంచి ఏగా మార్చేందుకు సుప్రీంకోర్టులో సమస్యలు పరిష్కించేందుకు, వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్పించేందుకు కాంగ్రెస్ ఎంపీలు గెలవాలన్నారు.**

# నేడు తెలంగాణకు రాహుల్ గాంధీ

## ఆలంపూర్ ఎర్రవల్లి చౌరస్తాలో రాహుల్ సభ

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**



తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలకు మరో వారం రోజుల సమయమే ఉంది. దీంతో కాంగ్రెస్ పార్టీ ప్రచార జోరును మరింత పెంచింది. కాంగ్రెస్ అధిష్టాన పెద్దలతో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించేలా ప్రణాళికలు రూపొందించింది. ఇందులో భాగంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీలు తెలంగాణకు రానున్నారు. ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో రెండు సార్లు రాష్ట్రంలో రాహుల్ ఎన్నికల ప్రచారం నిర్వహించేలా కాంగ్రెస్ షెడ్యూల్‌ను రూపొందించింది. నేడు రాహుల్ రాష్ట్రానికి రానున్నారు. రేపు ఉదయం 11 గంటలకు నిర్మల్ బహిరంగ సభలో ఆయన పాల్గొంటారు. అనంతరం సాయంత్రం 4 గంటలకు ఆలంపూర్ ఎర్రవల్లి చౌరస్తాలో రాహుల్ సభ ఉండనుంది. అలాగే ఎన్నికలకు నాలుగు రోజుల ముందు మరోసారి మిగతా 2లో

# ప్రజ్వల్ రేవణ్ణ అరెస్ట్

- ముందస్తు బెయిల్ పిటిషన్ తిరస్కరణ
- గంటల వ్యవధిలోనే పోలీసుల అదుపులోకి రేవణ్ణ
- కఠిన చర్యలు తీసుకోవాలని రాహుల్‌గాంధీ లేఖ

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**



మహిళ కిడ్నాప్, లైంగిక ఆరోపణల కేసులో కర్ణాటక మాజీ మంత్రి హెచ్‌డీ రేవణ్ణను బెంగళూరు పోలీసులు శనివారం (మే 4) అరెస్టు చేశారు. రేవణ్ణ తన తండ్రి మాజీ ప్రధాని దేవెగౌడ నివాసంలో ఉండగా పోలీసులు వచ్చి అరెస్టు చేశారు. కిడ్నాప్ కేసులో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని రేవణ్ణ వేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను బెంగళూరు కోర్టు తిరస్కరించిన గంటల వ్యవధిలోనే పోలీసులు రేవణ్ణను అరెస్టు చేసినట్లు తెలుస్తోంది. ఎన్నికల వేళ సంచలనం రేపిన మిగతా 2లో

## మా చెల్లిని జైల్లో పెట్టిన పార్టీతో ఎందుకు కలుస్తాం

వివరాలు 2లో

## ప్రజల ఆస్తులను లాక్కోవడానికి కుట్ర

ప్రధాని మోదీ

వివరాలు 2లో

# మోదీ షహెన్‌షా

- బీజేపీకి ప్రియాంకాగాంధీ స్ట్రాంగ్ కౌంటర్
- రాహుల్‌గాంధీని యువరాజు అన్న వ్యాఖ్యలపై సీరియస్
- మోదీ చక్రవర్తి.. ప్యాలెస్‌లో ఉంటూ ప్రజలను కలవడం లేదని విమర్శలు

వివరాలు 2లో



# కాంగ్రెస్ నేత దారుణ హత్య

- వెంటాడి మరీ పబ్లిక్‌గా గొంతు కోసిన దుండగులు
- మీటింగ్‌లోనే వెంటాడి చంపిన ముష్కరులు



విశాలభారతి,స్టేట్ బ్యూరో: పార్లమెంట్ ఎన్నికల వేళ తెలంగాణలో సంచలన ఘటన చోటుచేసుకుంది. నిండు బహిరంగ సభలో కాంగ్రెస్ నేత దారుణ హత్యకు గురయ్యారు. హైదరాబాద్ శివారు ప్రాంతమైన రాజేంద్రనగర్‌లోని హసన్‌నగర్‌లో శనివారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధి హసన్ నగర్ లో జరుగుతున్న కాంగ్రెస్ పార్టీ మీటింగ్ లో ఆ పార్టీ నాయకుడిని ఓ వ్యక్తి దాడి చేసి హత్య చేశాడు. మీటింగ్ కు వచ్చిన జనాలు అందరూ చూస్తుండగానే దుండగుడు గొంతు కోసి కిరాతకంగా హత్య చేశాడు. కళ్ల ముందే హత్య జరగడంతో మీటింగ్ లోని జనాలు భయంతో పరుగులు తీశారు. పోలీసులకు సమాచారం ఇవ్వగా హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. పోలీసులు బాధితుడ్ని దగ్గర్లోని ఆసుపత్రికి తరలించారు. చనిపోయిన వ్యక్తి క్యాబ్ డ్రైవర్ మక్బుల్ గా పోలీసులు గుర్తించారు. పాత కక్ష్యలే హత్యకు గల కారణాలని సమాచారం. నింధితుడు స్క్రాప్ బిజినెస్ చేసుకునే వ్యక్తిగా స్థానికులు చెబుతున్నారు. వ్యాపార లావాదేవీల కారణంగా ఈ హత్య జరిగిందా అన్న కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు.

# కూకట్ పల్లిలో భారీ అగ్నిప్రమాదం

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

కూకట్‌పల్లిలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది, ఈ దుర్ఘటనలో రెండు షాపులు, 10కి పైగా వాహనాలు దగ్ధం అయ్యాయి. హైదరాబాద్ కూకట్ పల్లి సమీపంలో జాతీయ రహదారి పక్కన ఉన్న ఓ కూలర్ల షాపులో.. షాపు మూసివేసిన అనంతరం రాత్రి 11 గంటల సమయంలో మంటలు చెలరేగాయి. మంటలు ఒక్కసారిగా వ్యాపించడంతో పక్కనే ఉన్న టైరు పంక్చర్ షాపుకు మంటలు అంటుకోవడంతో ప్రమాద తీవ్రత పెరిగింది. స్థానికులు మంటలు ఆర్పే ప్రయత్నం చేయగా ఎంతకీ మంటలు ఆరకపోవడంతో అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ఆ మంటలు వేగంగా వ్యాపిస్తూ.. ఆ పక్కనే ఉన్న ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలోని 10 ద్విచక్ర వాహనాలకు మంటలు అంటుకున్నాయి. ఈ లోపు ఘటనా



స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా శ్రమించి మంటలు అదుపులోకి తెచ్చారు. ఈ ప్రమాదంలో ప్రాణ నష్టం జరలేదని అధికారులు తెలిపారు. కానీ ఆస్తి నష్టం భారీగా జరిగిందని పోలీసులు చెప్పారు. ప్రమాదంపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# ప్రజల ఆస్తులను లాక్కోవడానికి కుట్ర

- కాంగ్రెస్, జేఎంఎంపై మోదీ విమర్శలు
- యువత ఉపాధికి బీజేపీ కట్టుబడి ఉంది
- 500 ఏళ్లలో కానిది.. మేము చేసి చూపించాము
- 25 ఏళ్లలో ఒక్క పైసా కుంభకోణం చేయలేదు



**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

మూడో విడత లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌కు సమయం దగ్గర పడుతున్న వేళ ప్రధాని నరేంద్ర మోదీ దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. అందులో భాగంగా జార్ఖండ్ పాలము నియోజకవర్గంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం బహిరంగ సభలో పాల్గొని దేశ రాజకీయ పరిస్థితుల పై ప్రసంగించారు. బీజేపీ, జార్ఖండ్‌ల మధ్య సన్నిహిత సంబంధాలు ఉన్నాయన్నారు. కాంగ్రెస్, జార్ఖండ్ ముక్తి మోర్చా ప్రజల ఆస్తులను లాక్కోవడానికి ప్రయత్నిస్తు న్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో యువతకు ఉపాధి పెంచేందుకు తమ ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని ప్రధాని మోదీ తెలిపారు.

### అధికారంతోనే సాధ్యమైంది

పాలమూలో సభలో ప్రధాని మోదీ అయోధ్య రామ మందిరం అంశాన్ని లేవనెత్తారు. 500 ఏళ్లలో చేయని అయోధ్యలో రామ మందిరం నిర్మాణాన్ని తమ ప్రభుత్వం ఏర్పడ్డాక చేసి చూపించామన్నారు. ఇది దేశ ప్రజలు తమకు ఇచ్చిన అధికారంతోనే సాధ్యమైందని తెలిపారు. అవినీతిలో కూరుకుపోయిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని 2014లో ప్రజలు తిరస్కరించారన్నారు. రామమందిరం కోసం దాదాపు 500 ఏళ్లుగా అయోధ్యలో జరిగినంత సుదీర్ఘ పోరాటం బహుశా దేశ చరిత్రలో ఎక్కడా జరగలేదన్నారు. దేశ ప్రజల మద్దతుతోనే ఆర్టికల్ 370 ని రద్దు చేసి జమ్మూ, కాశ్మీర్‌లో శాంతిని నెలకొల్పామన్నారు..

### కాంగ్రెస్, జేఎంఎం టార్గెట్

కాంగ్రెస్‌ను టార్గెట్ చేస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు ప్రధాని మోదీ. తన 25 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో ఒక్క పైసా కుంభకోణం కూడా చేయలేదని ప్రధాని మోదీ అన్నారు. కాంగ్రెస్, జేఎంఎం ప్రజా ఆస్తులను దోచుకున్నాయని ఆరోపించారు. రాష్ట్ర అధికార పార్టీ జేఎంఎం అవినీతికి పాల్పడుతోందని ఆరోపించారు. జేఎంఎం, కాంగ్రెస్ నాయకులు అవినీతితో అపార సంపద సృష్టించారన్నారు. ఆస్తులైనా, రాజకీయాలైనా తమ బిడ్డల కోసం సంపాదిస్తున్నారన్నారు.

### వాళ్ల బాధలు చూసి కన్నీళ్లు వచ్చాయి

తాను పేదరికం నుంచి వచ్చిన నాయకుడినని, అందువల్లే ఈ 10ఏళ్ల పాటు పేదలకు సంక్షేమం అందేందుకు కృషి చేశానన్నారు. తన ప్రభుత్వంలోని పథకాలు పేదలకు అందాయని, లబ్ధిదారులను కలిసి మాట్లాడుతున్నప్పుడు వాళ్ల బాధలు చూసి కన్నీళ్లు వచ్చాయన్నారు. పేదరికాన్ని చూసిన వారికే ఈ కన్నీళ్లు అర్థమవుతాయి. జార్ఖండ్‌లో ఉపాధిని పెంచాలని, ఇక్కడి ప్రజల జీవితాల్లో ప్రగతి తీసుకురావాలని కోరుకుంటున్నట్లు ప్రధాని చెప్పారు. జార్ఖండ్ ప్రజల భూములను కబ్జా చేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

# కేసీఆర్.. కేంద్రంలోని ఏ సంకీర్ణంలో చేరతారు?

**మొదటిపేజీ తరువాయి**

ఇంతకంటే పెద్ద సాక్ష్యం ఇంకేం కావాలన్నారు.

### కాషాయ పార్టీకి బుద్ధి చెప్పడం ఖాయం

రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను కాపాడుకునేందుకు కాంగ్రెస్‌ను గెలిపించాలి. తెలంగాణకు గాడిద గుడ్డు ఇచ్చిన కాషాయ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయం. రూ.7 లక్షల కోట్ల అప్పుతో రాష్ట్రాన్ని కేసీఆర్ మాకు అప్పగించారు. భట్టి విక్రమార్క గట్టి వ్యక్తి కాబట్టి నిధులు సర్దుతున్నారు. అన్ని వర్గాల ఉద్యోగులకు ప్రతి నెలా ఒకటో తేదీనే జీతాలు ఇస్తున్నామని రేవంత్‌రెడ్డి తెలిపారు.

### గాడిద గుడ్డు ఇచ్చిన బీజేపీని తరిమికొట్టాలి

గజ్వేల్ నుంచి కేడీ వచ్చినా.. దిల్లీ నుంచి మోదీ వచ్చినా పాలమూరులో కాంగ్రెస్‌ను ఓడించలేరని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అమెరికాలో చదువుకునో, వారసత్వ రాజకీయాలతోనో మీ ముందుకు ముఖ్యమంత్రిగా రాలేదు. నేను చదువుకున్నది వనపర్తి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో. ఆనాడు చిన్నారెడ్డి గెలుపు కోసం గోడలపై రాతలు రాశా. మీ ఆశీర్వాదంతోనే ఈ రాష్ట్రానికి రెండో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టా. మీ బిడ్డ సీఎం అయ్యి 150 రోజులు కాకముందే.. కొందరు దిగిపో అంటున్నారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు.

### హరీశ్‌రావు రాజీనామా పత్రం రెడీగా పెట్టుకో

హరీశ్‌రావు రాజీనామా పత్రం రెడీగా పెట్టుకో.. పంద్రాగస్టులోగా రైతు రుణమాఫీ చేసి సిద్దిపేటకు పట్టిన శని వదిలిస్తా. బీజేపీ తెలంగాణకు ఇచ్చింది.. మోదీ తెచ్చింది ఏమీ లేదు గాడిద గుడ్డు తప్ప. గాడిద గుడ్డు ఇచ్చిన బీజేపీకు కర్రు కాల్చి వాత పెట్టాలి. పాలమూరు జిల్లాలో బీజేపీని పాతరేయాలని రేవంత్‌రెడ్డి కోరారు.

# నేడు తెలంగాణకు రాహుల్ గాంధీ

**మొదటిపేజీ తరువాయి**

రాహుల్ తెలంగాణకు రానున్నారు. ఈనెల 9న రాహుల్ మరోసారి తెలంగాణలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. 9వ తేదీన సరూర్ నగర్ స్టేడియంలో కాంగ్రెస్ బహిరంగ సభలో రాహుల్ గాంధీ పాల్గొని ప్రసంగిస్తారు.

### ప్రియాంక గాంధీ షెడ్యూల్‌లో మార్పు

మరోవైపు ప్రియాంక గాంధీ కూడా తెలంగాణలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. అయితే ప్రియాంక ప్రచార షెడ్యూల్‌లో పలు మార్పులు చోటు చేసుకున్నాయి. 6న సాయంత్రం ప్రియాంక గాంధీ హైదరాబాద్‌కు రానున్నారు. 7న ఉదయం 11 గంటలకు కామారెడ్డి సభలో పాల్గొంటారు. సాయంత్రం కూకట్‌పల్లిలో కార్నర్ మీటింగ్‌లో ప్రసంగిస్తారు. అలాగే 8న భువనగిరి లేదా వరంగల్‌లో నిర్వహించే సభలో ప్రియాంక పాల్గొని ప్రసంగిస్తారు. అదే రోజు సాయంత్రం 6 గంటలకు సికింద్రాబాద్‌లో రోడ్ షోలో ప్రియాంక గాంధీ పాల్గొననున్నారు. ఇరువురు అగ్రనేతలు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండటంతో రాష్ట్ర తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఆయా ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నారు.



# మా చెల్లిని జైల్లో పెట్టిన పార్టీతో ఎందుకు కలుస్తాం

- అంత ఖర్మ బీఆర్ఎస్ పట్టలేదు
- ఆ 13 పార్టీలే రేపు దేశాన్ని శాసించొచ్చు
- పాలన అంటే బూతులు మాట్లాడటం కాదు
- రాష్ట్రంలో పాలన పిచ్చోడి చేతిలో రాయిలా మారింది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

బీజేపీ కలిసి పొత్తు పెట్టుకునే ఖర్మ తమకు పట్టలేదని కీలక వ్యాఖ్యలు చేశారు. మా చెల్లి(కవిత)ని జైల్లో పెట్టిన పార్టీతో తామేందుకు కలుస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు.ఇండియా, ఎన్డీఏ కూటమిలో లేని పార్టీలు ఇంకా దేశంలో 13 ఉన్నాయని అన్నారు. శనివారం సాయంత్రం కుత్బుల్లాపూర్‌లో కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. ఇండియా, ఎన్డీఏ కూటమిలో లేని ఆ 13 పార్టీలే రేపు దేశాన్ని శాసించొచ్చు అని అన్నారు. పాలన అంటే బూతులు మాట్లాడటం కాదని రేవంత్ రెడ్డికి సూచించారు. తెలంగాణలో పాలన పిచ్చోడి చేతిలో రాయిలా మారిందని విమర్శించారు.

### రాజకీయాలను కేసీఆర్ మళ్లీ శాసిస్తరు

6 నెలల్లో రాజకీయాలను మళ్లీ కేసీఆర్ శాసించే స్థాయికి వస్తుందని సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్‌కు ఒక జిల్లా ఉండాలని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు. మరి 33 జిల్లాల్లో ఏ జిల్లాలు కొనసాగిస్తారు.. ఏ జిల్లాలు తొలగిస్తారో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా వికేంద్రీకరణ చేయాలి. ఇంకా కొత్త డివిజన్లు, మండలాలు మున్సిపాలిటీలు ఏర్పాటు చేయాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

### 33 జిల్లాల్లో.. వేటిని తొలగిస్తారో చెప్పండి

కేసీఆర్ ఏం చేస్తే.. దానికి వ్యతిరేకంగా చేయాలన్న ధోరణిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వైఖరి ఉందని కేటీఆర్ ఆరోపించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో మీడియా సమావేశంలో మాట్లాడారు. కొత్త జిల్లాలు ఏర్పాటు ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా, ప్రజా ఉద్యమాలతో ఏర్పాటు చేసినట్టు కేటీఆర్ చెప్పారు. పార్లమెంటు స్థాయికి ఒక జిల్లా ఉండాలని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారని వివరించారు. 33 జిల్లాల్లో ఏ జిల్లాలను తొలగిస్తారో.. ఏ జిల్లాలను ఉంచుతారో వెల్లడించాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ, ఆరు గ్యారెంటీల అమలుపై రేవంత్ రెడ్డి తేదీలు మార్చుతున్నారని ఎద్దేవా చేశారు.

# కేసు పునర్విచారణ చేసి న్యాయం చేస్తాం

- సీఎం కలిసిన రోహిత్ వేముల తల్లి
- సీఎం రేవంత్ రెడ్డి
- ఆధారాల్లేవంటూ కేసు విచారణను నిలిపివేసిన కోర్టు
- 2016 జనవరిలో సెంట్రల్ వర్సిటీలో రోహిత్ ఆత్మహత్య



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీలో 2016లో ఆత్మహత్య చేసుకున్న రోహిత్ వేముల ఆత్మహత్య కేసుపై పునర్విచారణ చేపట్టి న్యాయం జరిగేలా చూస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. రోహిత్ ఆత్మహత్య వ్యవహారంలో వర్సిటీ వీసీతో పాటు పలువురు నేతలపై దాఖలైన కేసులో ఆధారాల్లేవంటూ కోర్టు విచారణను ముగించిన నేపథ్యంలో రోహిత్ తల్లి సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. న్యాయం జరిగేలా చూడాలని చేసిన విజ్ఞప్తికి సీఎం సానుకూలంగా స్పందించారు. కేసును పునర్విచారిస్తామని డీజీపీ సైతం ప్రకటించినందున ఈ మేరకు అనుమతివ్వాలని పోలీసులు న్యాయస్థానాన్ని కోరనున్నారు. 2016 జనవరిలో హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీలో రోహిత్ వేముల ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. యూనివర్సిటీ అధికారులు, ఇతర విద్యార్థి సంఘాల వేధింపుల కారణంగానే ఆ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడని దళిత సంఘాలు దేశవ్యాప్తంగా ఉద్యమించాయి. దళితుల హక్కుల కోసం పోరాడుతున్నాడన్న కారణంతో అతడిపై వేధింపులకు పాల్పడి, ఆత్మహత్యకు ప్రేరేపించారని ఆరోపణలు చేశాయి. విద్యాసంస్థల్లో దళిత విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం రోహిత్ చట్టం రూపొందించాలని పలువురు డిమాండ్ చేశారు. రోహిత్ వేధించినందుకే ఆత్మహత్య చేసుకున్నట్లు ప్రశాంత్ అనే పీహెచ్డీ విద్యార్థి ఫిర్యాదు చేశాడు. ఆ ఫిర్యాదులో వీసీ అప్పారావు, బీజేపీ నేతలు బండారు దత్తాత్రేయ, ఎన్.రాంచంద్రారావు, స్మృతి ఇరానీల పేర్లు తెలిపాడు. దీనిపై పోలీసులు విచారణ చేపట్టగా రోహిత్ దళితుడని అవమానించినందుకే ఆత్మహత్య చేసుకున్నట్లు ఆధారాలు లేవని గచ్చిబౌలి పోలీసులు ఈ నెల 2వ తేదీన హైకోర్టుకు నివేదికను సమర్పించారు. ఈ నివేదికను పరిగణలోకి తీసుకున్న హైకోర్టు, పిటీషన్‌పై విచారణను ముగించేసింది. పోలీసుల నివేదికపై ఏమైనా అభ్యంతరాలుంటే సంబంధిత కోర్టుకు వెళ్లాలని ప్రతివాదియైన ప్రశాంత్ తరపు న్యాయవాదికి సూచించింది. హైకోర్టు ఈ కేసును ముగించేయడంతో హెచ్సీయూలోని విద్యార్థులు ఆందోళనలు చేపట్టారు. ఈ నిరసనలో ఎక్కువ మంది విద్యార్థులు పాల్గొనడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎలాంటి ఘర్షణ వాతావరణం చోటు చేసుకోకుండా నిలవరించేందుకు జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ నేపథ్యంలో రోహిత్ వేముల ఆత్మహత్య కేసును పునర్విచారణ చేస్తామని డీజీపీ రవిగుప్తా ప్రకటించారు. ఈ కేసు తీర్పు విషయంలో రోహిత్ తల్లి అనుమానం వ్యక్తం చేయడం, విద్యార్థుల నిరసనలు చేపట్టడంతో ఈ నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. పునర్విచారణకు అనుమతి కోరుతూ కోర్టులో పిటిషన్ వేయనున్నారు. ఈ సందర్భంగా రోహిత్ తల్లి సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. తమకు న్యాయం చేయాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి న్యాయం జరిగేలా చేస్తామని, మళ్లీ విచారణ చేపడతామని హామీ ఇచ్చారు.

# ప్రజ్వల్ రేవణ్ణ అరెస్ట్

**మొదటిపేజీ తరువాయి**

సెక్స్ వీడియోల స్కాండల్ కేసులో కుమారుడు ప్రజ్వల్ రేవణ్ణతో పాటు రేవణ్ణ కూడా నిందితుడిగా ఉన్నారు. కాగా, ప్రజ్వల్ రేవణ్ణ ప్రస్తుతం జర్మనీలో ఉన్నారు. ఈయనపై సెక్స్ స్కాండల్ కేసులో పోలీసులు ఇప్పటికే లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. హసన్ ఎంపీ ప్రజ్వల్, హోలెనరసిపుర్ ఎమ్మెల్యే హెచ్‌డీ రేవణ్ణపై నమోదు అయిన లైంగిక వేధింపుల కేసును ప్రత్యేక దర్యాప్తు బృందం విచారిస్తున్నది. శుక్రవారం మరో మహిళ కూడా ఫిర్యాదు చేయడంతో ఆ ఇద్దరిపై ఐపీసీ సెక్షన్ 376 కింద రేప్ కేసును బుక్ చేశారు. ఇదిలా ఉండగా.. సెక్క్ స్కాండల్‌లో ఇరుక్కున్న జేడీఎస్ సిటింగ్ ఎంపీ, హసన్ ఎంపీ అభ్యర్థ ప్రజ్వల్ రేవణ్ణపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ శనివారం కర్ణాటక సీఎం సిద్ధరామయ్య లేఖ రాశారు. మహిళలను లైంగిక వేధింపులకు గురిచేసిన ప్రజ్వల్ రేవన్నపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని, బాధితులకు సాధ్యమైన సహాయాన్ని అందించాలని లేఖలో రాహుల్‌గాంధీ పేర్కొన్నారు.

# మోదీ షెహెన్‌షా

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తోంది బీజేపీ మోదీ బడా వ్యక్తుల గురించే మోదీ చింత సామాన్య ప్రజానీకం గోడు ఆయనకు అక్కరలేదు ఒక్క రైతునైనా మోదీ కలుసుకున్నారా? లోక్‌సభ ఎన్నికల వేళ నేతల మధ్య మాటలతూటాలు పేలుతున్నాయి. ప్రతిసభలో రాహుల్‌గాంధీపై తనదైన శైలిలో విమర్శలు చేస్తున్నారు ప్రధాని నరేంద్ర మోదీ. రాహుల్‌ను ప్రతి సభలో షెహజాదా .. యువరాజు అని ప్రధాని మోదీ సంభోధించడాన్ని ప్రియాంకాంగాంధీ తప్పు పట్టారు. మోదీ షెహన్‌షా ... చక్రవర్తి అంటూ కౌంటరిచ్చారు. ప్రధాని మోదీ హయాంలో నియంతృత్వం పెరిగిపోయిందన్నారు. బీజేపీ రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తోందన్నారు. రాజ్యాంగాన్ని మారుస్తామని బీజేపీ నేతలు బహిరంగంగా చెబుతున్నారని అన్నారు. తన సోదరుడు రాహుల్‌గాంధీని తరచుగా మోదీ యువరాజుగా పోలుస్తున్నారని , దేశ ప్రజల కోసం ఆయన 4000 కిలోమీటర్ల పాదయాత్ర చేశారని... మోదీనే చక్రవర్తిగా పాలిస్తున్నారని కౌంటరిచ్చారు. ఆదివాసీ ప్రాంతమైన బనాస్‌కాంతలో ప్రియాంక ప్రచారం చేశారు. చక్రవర్తి నరేంద్ర మోదీ రాజభవనాల్లో ఉంటారని, నిస్సహాయ రైతులు, మహిళల అవస్థలు ఆయనకు ఏ విధంగా అర్థమవుతాయని ప్రశ్నించారు. మోదీ బడా వ్యక్తుల గురించే పట్టించుకుంటారు కానీ సామాన్య ప్రజానీకం గోడు ఆయనకు అక్కరలేదని ప్రియాంక విమర్శించారు. గుజరాత్ ప్రజలు మోదీని గౌరవించి ఆయనకు అధికారం కట్టబెట్టారని, కానీ ఆయన బడా వ్యక్తుల గురించే ఆలోచిస్తుంటారని అన్నారు. మోదీ కనీసం ఒక్క రైతునైనా కలుసుకోవడం మీరు ఎప్పుడైనా చూశారా? వారిని కలుసుకునే ప్రయత్నం కూడా చేయరు. ఎన్నికలు ముంచుకొచ్చి.. తమకు ఓట్లు రావని తెలుసుకున్న తర్వాత ప్రధాని మోదీ చట్టాలను మారుస్తామంటున్నారని మండిపడ్డారు.

# కాంగ్రెస్ గ్రాఫ్ నానాటికి పడిపోతోంది

- రేవంత్‌ను చూస్తుంటే జాలేస్తోంది
- ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

రాష్ట్రంలో కాంగ్రెస్ గ్రాఫ్ నానాటికి పడిపోతోంది.. ముఖ్యమంత్రిని చూస్తే జాలేస్తోంది అని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు. నాలుగు నెలల్లోనే ఇంత ఘోరంగా విఫలమైన ముఖ్యమంత్రిని ఎప్పుడూ చూడలేదు అని తెలిపారు. సూర్యాపేటలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న జగదీష్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.రాష్ట్రంలో ఒక్కరికంటే ఒక్కరికి రైతు భరోసా ఇచ్చినా నేను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి, ముక్కుకు నేలకు రాస్తా అని జగదీశ్ రెడ్డి సవాల్ చేశారు. 65 లక్షల మందికి ఇచ్చింది రైతు భరోసా కాదు రైతు బంధు మాత్రమే అని తెలిపారు. కేసీఆర్ అమలు చేసిన రైతుబంధు పథకాన్నే కొనసాగించారు తప్పా.. రైతు భరోసా అమలు చేయలేదన్నారు. రైతులందరికీ రైతుబంధు ఇచ్చి రేవంత్ రెడ్డి ముక్కు నేలకు రాయాలి. ఐదు నెలల కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులు అప్పుల పాలయ్యారు. రైతు బంధు అనేది తెలంగాణ రైతుల హక్కు. రైతు భరోసా అని మాట్లాడడం సిగ్గుచేటు. ఒక్కరికి రైతు భరోసా ఇచ్చారని నిరూపించినా ఎమ్మెల్యే పదవి రాజీనామా చేస్తా. డిసెంబర్ 9న ఇవ్వాల్సిన రైతుబంధు కాంట్రాక్టర్లకు పంచిపెట్టారు అని జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు.తనకే రైతుబంధు రాలేదని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చెప్పిన తర్వాత బుద్ధి తెచ్చుకుని ప్రజల్లో చులకన అయ్యామనే భావనతోనే రేవంత్ తాజా హామీలు ఇస్తున్నారని జగదీశ్ రెడ్డి తెలిపారు. రైతుబంధు రాలేదని అంటే చెప్పుతో కొడతా అన్న మంత్రి, రైతు బంధు రాలేదని చెప్పిన మంత్రి, ముఖ్యమంత్రి ఎవరిని ఎవరు చెప్పుతో కొట్టుకుంటారో 13వ తేదీన పోలింగ్ బూతులలో ప్రజలే తేలుస్తారు. మీకు బుద్ధి చెప్పడానికి 13వ తేదీన తెలంగాణ రైతాంగం చెప్పులతో సిద్ధంగా ఉంది. కేసీఆర్‌కు ఛాలెంజ్ చేయడానికి సిగ్గుండాలి. రైతు భరోసా ఎక్కడా ప్రారంభం చేయలేదు. 9వ తేదీ నాటికి అందరికీ రైతుబంధు ఇచ్చి, జరిగిన ఆలస్యానికి ముఖ్యమంత్రి చెంపలు వేసుకోవాలి అని జగదీశ్ రెడ్డి సూచించారు.



# ఆడబిడ్డను ఆశీర్వదించండి

## కల్పనా సోరెన్

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**

జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి, జేఎంఎం పార్టీ అధ్యక్షుడు హేమంత్ సోరెన్ సతీమణి, గండీ అసెంబ్లీ నియోజకవర్గ జేఎంఎం అభ్యర్థి కల్పనా సోరెన్ జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. నియోజకవర్గం అంతా తిరుగుతూ తనకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. తాను ఒక ఆడబిడ్డనని, మీ ఆశీర్వాదం కోసం వచ్చానని, మీ అమూల్యమైన ఓటుతో నన్ను మీ ఇంటి ఆడబిడ్డలా ఆశీర్వదించాలని ఆమె కోరారు. గండీ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా



శనివారం ఆమె గిరిదిహ్ పట్టణంలో పర్యటించారు. వీధివీధికి వెళ్లి అక్కడి ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. లోక్‌సభ ఐదో విడత ఎన్నికలతోపాటే మే 20న గండీ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నికల జరగనుంది. భూకుంభకోణం కేసులో ఇటీవల జేఎంఎం అధినేత హేమంత్ సోరెన్‌ను ఈడి అరెస్ట్ చేసింది. దాంతో ఆయన సీఎం పదవికి రాజీనామా చేశారు. ఆయన స్థానంలో చంపాయ్ సోరెన్ సీఎంగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు





# ఐదు నెలల్లోనే రాష్ట్రం ఆగమైంది

- రైతుబంధుపై ఇన్ని కొర్రీలా?
- పంచాయతీలకు నిధులు బందు చేసిర్రు
- కాంగ్రెస్ రాగానే కరెంట్ కోతలు మొదలయినయ్
- ఆటో డ్రైవర్ల ఇబ్బందులు కాంగ్రెస్‌కు పట్టవా?
- కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తవా? అంత దమ్ముందా?
- సింగరేణిని కాపాడేది బీఆర్ఎస్ మాత్రమే
- మోదీ, ఆదానీలకు బొగ్గు అంటేనే ఇష్టం
- ఆనాడు మెడ మీద కత్తి పెట్టిన కొనలే..
- తాను జైళ్లకు భయపడి ఉంటే తెలంగాణ వచ్చేదా?
- బీఆర్ఎస్ రోడ్ షోలో కేసీఆర్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
రాష్ట్రంలో పంచాయతీలకు నిధులు ఇవ్వడం లేదని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లోనే రాష్ట్రం ఆగమైందని విమర్శించారు. పెద్దపల్లి లోక్‌సభ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా మంచిర్యాలలో కేసీఆర్ రోడ్‌షో నిర్వహించారు. బీఆర్ఎస్ పాలనలో విద్యుత్ సరఫరాకు ఎక్కడా ఆటంకం కలగలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే కరెంట్ కోతలు మొదలయ్యాయని ఎద్దేవా చేశారు. సాగు మోటార్లు కాలిపోతున్నాయన్నా ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. డిసెంబర్ 9న రైతు రుణమాఫీ చేస్తానన్న సీఎం రేవంత్‌రెడ్డి.. మళ్లీ ఆగస్టు 15కి వాయిదా వేశారని ఎద్దేవా చేశారు. రైతుబంధు ఎక్కడికి పోయింది? గతంలో ఇచ్చిన రైతుబంధు ఇప్పుడు ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆటో డ్రైవర్లకు ఇబ్బందులు వచ్చాయన్నారు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానని సీఎం రేవంత్‌రెడ్డి అంటున్నారు. ఎన్నికలు జరిగిన మరుసటి రోజే జిల్లాలు రద్దు చేస్తామని అన్నారు. మంచిర్యాల జిల్లా ఉండాలంటే కొప్పుల ఈశ్వర్ గెలవాలి. ఆయన గెలిస్తే సింగరేణిని కాపాడుతారు. కల్యాణ లక్ష్మి చెక్కులు లేవు వరిపంటకు రూ.500 బోనస్ నిలిచిపోయింది. కల్యాణ లక్ష్మి చెక్కులు లేవు. కేసీఆర్ కిట్లు లేవు. విదేశాలకు వెళ్లే విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు లేవు. కొత్త మెడికల్ కళాశాలలకు పర్మిషన్లు రావడం లేదు. ఇలా అన్ని రంగాల్లోనూ గత ఐదు నెలలుగా పనులు నిలిచిపోయాయి. ఇది ఎంత వరకు కరెక్టో ప్రజలు ఆలోచించుకోవాలి. తాజా ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల్ని గెలిపించాలని కేసీఆర్ పిలుపునిచ్చారు.

### వారిద్దరి మధ్యే పోటీ

పెద్దపల్లిలో ఆగర్భ శ్రీమంతుడికి.. భూగర్భ కార్మికుడికి మధ్యే పోటీ ఉందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలిపారు. బాగా బలిసిన ఆగర్భ శ్రీమంతుడు.. ఇక్కడ 26 ఏండ్లు తట్ట పట్టి లైట్ పెట్టుకుని బొగ్గు మోసిన భూగర్భ కార్మికుడు బరిలో ఉన్నారని.. వీరిలో ఎవరు గెలవాలో మీరే నిర్ణయించాలని ప్రజలకు సూచించారు. కొప్పుల ఈశ్వర్‌ను గెలిపిస్తే సింగరేణిని కాపాడతాడని తెలిపారు. మెడ మీద కత్తి పెట్టిన ఒప్పుకోలే ఆరోజు నరేంద్ర మోదీ తన మెడ మీద కత్తి పెట్టి ఆస్ట్రేలియా బొగ్గు కొనాలి.. ఆదానీ బొగ్గు కొనాలంటే తాను ఒప్పుకోలేదని కేసీఆర్ గుర్తు చేశారు. కానీ ఇవాళ ముఖ్యమంత్రి స్విట్జర్లాండ్ దావోస్‌కు వెళ్లి ఆదానీతో మాట ముచ్చట పెట్టి అగ్రిమెంట్లు చేసుకున్నాడని తెలిపారు. ముఖ్యమంత్రే వెళ్లి ఆదానీని ఆహ్వానించిండని పేర్కొన్నారు. సింగరేణిని కూడా ప్రైవేటుపరం చేసే కుట్ర చేస్తున్నారని తెలిపారు. సింగరేణి.. తెలంగాణ కొంగు బంగారం అని అన్నారు. సింగరేణి పోతే మన బతుకులు ఎలా ఉంటాయనేది ఆలోచన చేయాలని సూచించారు.

### జైళ్లకు కేసీఆర్ భయపడతాడా?

ముఖ్యమంత్రిని నిలదీస్తే అడ్డగోలుగా మాట్లాడుతున్నాడని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మండిపడ్డారు. కేసీఆర్ నీ గుడ్లు తీసుకుని గోలీలు ఆడుతా.. నీ పేగులు మెడలేసుకుంటా.. నీ లాగుల తొండలు సొర్రకొడతా.. నిన్ను జైల్లో పెడతా అంటున్నాడని పేర్కొన్నారు. జైళ్లకు కేసీఆర్ భయపడతాడా? అని ప్రశ్నించారు. తాను జైళ్లకు భయపడి ఉంటే తెలంగాణ రాష్ట్రం వచ్చేదా అని అడిగారు. ఏడెకరాలు ఉన్నోడికి రైతుబంధు రావద్దా అధికారంలో ఉన్నప్పుడు అన్ని రకాల రెసిడెన్షియల్ పాఠశాలల పెట్టినం. ఇవాళ వాటిని చూసే దిక్కులేదు. పిల్లలు విషాహారం తిని ఆస్పత్రి పాలవుతున్నారు.. కొన్నిచోట్ల చనిపోతున్నారు. అన్ని రకాల నిర్లక్ష్యం, ఒక అహంకారం, మొండి మూర్ఖ వైఖరితో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను శిక్షిస్తుంది. రైతుల నోట్లో కాంగ్రెస్ ప్రభుత్వం మన్నుకొట్టింది.. రైతాంగానికి రైతుబంధు ఇవ్వలే.. సాగునీరు ఇవ్వలే.. కరెంటు ఇవ్వలే.. చివరకు వడ్లు కూడా కొంటలేదన్నారు. ఇవే పరిస్థితులు ఉంటే.. ఐదెకరాలకే రైతుబంధు వేస్తానని.. దున్నినోడికే రైతుబంధు వేస్తానని అంటారని తెలిపారు. ఐదెకరాలకే రైతుబంధు వేస్తా అంటే ఆరు ఎకరాలు, ఏడు ఎకరాలు ఉన్నోడు ఏం పాపం చేసిండు.. ఏడెకరాలు ఉన్నోడికి రైతుబంధు రావద్దా? అని ప్రశ్నించారు. కృష్ణా, గోదావరులను ఎవడు కాపాడాలే? గోదావరి నదిని ఎత్తుకుని పోతా అని నరేంద్ర మోదీ అంటున్నాడు. మీకు అన్యాయం చేస్తానని మోదీ అంటుంటే.. ఈ ముఖ్యమంత్రి ఏమో ఏం మాట్లాడట్లేదు.. కృష్ణానదిని ఆల్రెడీ కేంద్రానికి అప్పగిచ్చిండు. ఇవాళ గోదావరిని తీసుకుపోయి తమిళనాడుకు ఇస్తా అంటే కూడా నోరు తెరవట్లేదు. కృష్ణా, గోదావరి నదులు పోతే మనల్ని ఎవరు కాపాడాలని అడిగారు. అందుకే ఇవాళ బీఆర్ఎస్ ఎంపీలు ఉండాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. నా ప్రాణాలను బలి పెట్టి అయినా పోరాడతా తెలంగాణ ఆత్మగౌరవం, అస్తిత్వం కాపాడాలన్నా.. నదుల నీళ్లలో మన హక్కులు మనకు రావాలన్నా.. ఢిల్లీ నుంచి నిధులను తీసుకురావాలన్నా.. సింగరేణి ప్రైవేటుపరం కావద్దన్నా.. యథావిధిగా సంక్షేమ పథకాలు జరగాలన్నా తప్పకుండా బీఆర్ఎస్ ఎంపీలు గెలవాల్సిన అవసరం ఉందని కేసీఆర్ అన్నారు. తన ముందే తెలంగాణకు అన్యాయం చేస్తమంటే నా ప్రాణాలను బలి పెట్టి అయినా పోరాడతా తప్ప.. మౌనం పాటించే ప్రశ్నే లేదని స్పష్టం చేశారు. తప్పకుండా అన్ని వర్గాల ప్రజల కోసం అండగా ఉంటానని తెలిపారు.

# భారత రాజ్యాంగాన్ని మార్చే బీజేపీ మనకొద్దు

- ప్రజా సంక్షేమ పాలన కోసం కాంగ్రెస్ కు పట్టం కట్టండి
- సత్తుపల్లి రోడ్ షోలో రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి
- సాగునీటి సమస్య రానివం
- మంత్రి తుమ్మల



**విశాల భారతి,స్టేట్ బ్యూరో:**
ఈ లోక్ సభ ఎన్నికల్లో అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను మార్చాలనీ బీజేపీ కుట్ర చేస్తోంది అని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం రాత్రి సత్తుపల్లిలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయితో కలిసి రోడ్ షో నిర్వహించి, కార్నర్ మీటింగ్ లలో ప్రసంగించారు. దళిత, గిరిజన, మైనారిటీ, బడుగు వర్గాల వారు ప్రమాదంలో పడిపోతారని, అలాంటి సర్కారు మనకొద్దని అన్నారు. ఈ పదేళ్లలో మన రాష్ట్రానికి కేంద్రం చేసిందేమీ లేదని తెలిపారు. కులాల మధ్య, ప్రాంతాల మధ్య మత విద్వేషాలు రెచ్చగొడుతూ.. పాలన సాగిస్తున్నారన్నారు. ప్రజా సంక్షేమ పాలన కోసం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుందాం అన్నారు. ఇక కర్ర పట్టుకుని కేసీఆర్ జనం లోకి వస్తున్నారనీ, ఆయనను నమ్మే రోజులు ఎప్పుడో పోయాయని విమర్శించారు. అక్రమంగా సంపాదించిన లక్షా యాభై వేల కోట్లను దాచుకునేందు కేంద్ర ప్రభుత్వం తో కేసీఆర్ చీకటి ఒప్పందం చేసుకున్నాడని ఆరోపించారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్ళను కేటాయిస్తామని ప్రకటించారు. రాహుల్ గాంధీని ప్రధాని చేసేందుకు ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుపై ఓటేసి రఘురాం రెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించాలనీ కోరారు. లంకా సాగర్ కు గోదావరి జలాలను తీసుకొస్తాం: మంత్రి తుమ్మల స్థానిక లంకాసాగర్ కు గోదావరి జలాలను తీసుకొచ్చి, ఇక్కడి రైతుల వ్యవసాయ భూములకు నిరందిస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశామన్నారు. రఘురాంరెడ్డిని ఎంపీగా గెలిపించి.. ఢిల్లీకి పంపుదామని, జాతీయస్థాయిలో సమస్యలు పరిష్కరించుకుందామని అన్నారు. బీజేపీ, బీ ఆర్ ఎస్ లను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని తెలిపారు. అందరూ హస్తం గుర్తుపై ఓటు వేసి.. రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీ ఖమ్మం ఎంపీ స్థానానికి అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మాదిగల బలమేంటో చూపిస్తాం

## జాతిని తొక్కేస్తామంటే ఊరుకోం

**మాజీ మంత్రి మోత్కుపల్లి:**



విశాలభారతి,హైదరాబాద్ :
పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగలకు కాంగ్రెస్ పార్టీ ఒక్క సీటు ఇవ్వకపోవడంపై మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు మండిపడ్డారు. తెలంగాణ అంటే ఏం వచ్చింది బూడిద తప్ప, సచ్చింది మాత్రం ఎస్సీలు, బీసీలేనని ఆవేదన వ్యక్తం చేశారు. లోక్ సభ ఎన్నికల్లో తమ సామాజిక వర్గానికి ఒక్క సీటు కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ చలో హైదరాబాద్ పేరుతో ఎంఆర్పీఎస్ పిలుపు మేరకు మహాధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎంఆర్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగ, పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ నేతకాని, ఇతర బీసీ సంఘాల నేతలు పాల్గొన్నారు రాష్ట్రం నలుమూల నుంచి పెద్ద ఎత్తున ఎంఆర్పీఎస్ నాయకులు, శ్రేణులు మహాధర్నాకు తరలివచ్చారు. ఎస్సీ వర్గీకరణ ఉద్యమం నేపథ్యంలో ప్రాణాలు కోల్పోయిన మాదిగలకు నివాళులు అర్పించి మౌనం పాటించారు. దొరలకు వ్యతిరేకంగా పోరాడి ఆరు సార్లు ఎమ్మెల్యేగా గెలిచానని మోత్కుపల్లి గుర్తు చేశారు. గతంలో సీఎంలుగా పనిచేసిన చెన్నారెడ్డి, విజయ భాస్కర రెడ్డి, జనార్ధన్ రెడ్డి, వైఎస్ రాజశేఖర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డిని చూశానని, ఇంత దుర్మార్గంగా రేవంత్ రెడ్డిలా ఏ ముఖ్యమంత్రి వ్యవహరించలేదని ఆక్షేపించారు. తమ జాతిని తొక్కేస్తా అంటే ఊరుకోమని హెచ్చరించారు. లోక్‌సభలో ఎస్సీ వర్గీకరణ అంశంపై మాట్లాడకుండా రేవంత్ కుట్రపన్నారంటూ మోత్కుపల్లి ఒక దశలో కంటితడి పెట్టారు. 80 లక్షల మంది మాదిగలు ఉంటే 1 పార్లమెంట్ సీటు, కనీసం కంటోన్మెంట్ అసెంబ్లీ సీటైనా ఇవ్వడానికి మనసు రాలేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పెద్దలు ఎందుకు పెదవి విప్పలేదని ఆయన నిలదీశారు. ఎన్నికల్లో మాదిగలు, నేతకాని, బీసీలు కాంగ్రెస్‌కు ఓటు వేయవద్దని మంద కృష్ణమాదిగ అన్నారు. రాజకీయ ప్రాతినిధ్యం విషయంలో 70 శాతం ఉన్న మాదిగలకు 3 పార్లమెంట్ సీట్లు ఇవ్వాల్సి ఉన్నా రిక్త హస్తం చూపిందని ఆరోపించారు. రాజ్యాంగం గొప్పదనం వల్లే తాను ప్రధాని అయ్యాయని చెప్పిన మోదీ, ఎస్సీ వర్గీకరణ చేస్తారని, బీజేపీకు ఓటు వేయాలని ఆయన తెలిపారు.





# కాంగ్రెస్ ఉచిత హామీలకే పరిమితం

- కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఆకర్షతులై బిజెపిలో చేరికలు
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి
- రాష్ట్ర, దేశ అభివృద్ధికి బిజెపి అభ్యర్థులను గెలిపించండి
- ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్

**విశాలభారతి,హైదరాబాద్:**
రాష్ట్ర, దేశ అభివృద్ధికి బిజెపి అభ్యర్థులను గెలిపించాలని ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శనివారం మాజీ మంత్రి, బిజెపి రాష్ట్ర నాయకులు సి కృష్ణా యాదవ్ మరియు బిజెపి మేడ్చల్ అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి అధ్యక్షతన బిజెపి సీనియర్ నాయకులు ఈటల రాజేందర్ ఆశీస్సులతో, కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి సమక్షంలో ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ వారి బృందం, సాఫ్ట్వేర్ ఉద్యోగస్తులు భారీ ఎత్తున బిజెపిలో చేరారు. కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి పథకాలకు మరియు ఉత్తర హైదరాబాద్ అభివృద్ధి, మేడ్చల్ మెట్రో రైలుకు హామీకి ఆకర్షితులై బీజేపిలో చేరినట్లు లాస్య ఇన్ఫోటెక్ అధినేత ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ అన్నారు. అనంతరం ఈటల రాజేందర్ ఇంటిలో కలిసి ఉత్తర హైదరాబాద్ అభివృద్ధి, IT పార్క్స్ అభివృద్ధి మరియు మేడ్చల్ కి మెట్రో రైల్ వసతి గురించి చర్చించారు. ఉత్తర హైదరాబాద్ అభివృద్ధి కి బిజెపి పార్టీ కట్టుబడి ఉందని అన్నారు. ఆ మేరకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి కేంద్ర మంత్రి తెలంగాణ బిజెపి అధ్యక్షులు కిషన్ రెడ్డి నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ సాఫ్ట్వేర్ కంపెనీ యజమానులు, సాఫ్ట్వేర్ ఉద్యోగస్తులు, డాక్టర్లు, యువత, మహిళలు భారీగా పార్టీ లో చేరుతున్నారని అన్నారు. కేంద్రంలో మరోసారి బిజెపి సర్కార్ మరోసారి ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీని చూడాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారని కాంగ్రెస్ ఇచ్చిన ఉచిత హామీలు హామీలకే పరిమితం అయ్యాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను గడప గడపకు తీసుకెళ్లి ఓటు ద్వారా తగినబుద్ధి చెప్పాలన్నారు. ప్రతి కార్యకర్త పూర్తి సమయం కేటాయించి మల్కాజిగిరి నుండి ఈటెల రాజేందర్ గారి గెలుపులో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షులు విక్రమ్ రెడ్డి గారు, బిజెపి సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి గారు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# నేడు తెలంగాణకు అమిత్ షా

**విశాలభారతి,స్టేట్ బ్యూరో :**
కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఆదివారం తెలంగాణలో పర్యటించనున్నారు. పార్లమెంట్ ఎన్నికల్ ప్రచారంలో భాగంగా ఒక్కరోజే మూడు బహిరంగ సభల్లో ఆయన పాల్గొననున్నారు. రాష్ట్రంలో సుడిగాలి పర్యటన సాగించనున్నారు. ఇదిలా ఉండగా ఆదివారం మధ్యాహ్నం 1:55 గంటలకు షా బేగంపేటకు చేరుకుంటారు. అనంతరం అక్కడి నుంచి బయలుదేరి ఆదిలాబాద్ లోక్ సభ స్థానం పరిధిలోని కాగజ్ నగర్ కు చేరుకుంటారు. మధ్యాహ్నం 3:20 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎస్పీఎం క్రికెట్ గ్రౌండ్ లో జరిగే బహిరంగ సభలో షా పాల్గొంటారు. ఈ సభలో బీజేపీ ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థి గోడం నగేశ్ తరుపున ప్రచారం చేయనున్నారు. ఈ సభ అనంతరం షా అక్కడి నుంచి బయలుదేరి సాయంత్రం 5 గంటలకు నిజామాబాద్ కు చేరుకుంటారు. 5:10 నుంచి 5:50 గంటల వరకు గిరిరాజ్ కాలేజీలో నిర్వహించనున్న సభలో ఆయన పాల్గొంటారు. ఈ సభలో బీజేపీ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ తరుపున ప్రచారం చేయనున్నారు. సభ అనంతరం సాయంత్రం 6:30 గంటలకు షా బేగంపేటకు చేరుకుంటారు. సాయంత్రం 6:50 నుంచి 7:35 గంటల వరకు పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే సభలో షా పాల్గొంటారు. ఈ సభలో బీజేపీ మల్కాజ్‌గిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ తరుపున ప్రచారం చేయనున్నారు. ఈ సభ అనంతరం సాయంత్రం 7:55 గంటలకు బేగంపేట నుంచి పశ్చిమబెంగాల్ కు తిరుగు పయనమవుతారు.

### రేపు నడ్డా తెలంగాణ పర్యటన

ఇదిలాఉండగా మే 6వ తేదీన బీజేపీ జాతీయ అధ్యక్షుడు జగత్ ప్రకాష్ నడ్డా తెలంగాణ పర్యటనకు విచ్చేయనున్నారు. బీజేపీ పెద్దపల్లి లోక్ సభ అభ్యర్థి గోమాస శ్రీనివాస్, భువనగిరి లోక్ సభ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్, నల్లగొండ లోక్ సభ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం చేయనున్నారు. ఈ సందర్భంగా మే 6న ఉదయం 10 గంటలకు పెద్దపల్లిలో, మధ్యాహ్నం 1 గంటలకు భువనగిరి పార్లమెంటు నియోజకవర్గంలోని చౌటుప్పల్ లో, అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు నల్లగొండలో జరగనున్న బహిరంగ సభలో జేపీ నడ్డా ముఖ్యఅతిథిగా పాల్గొంటారు.

# సీఎం సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన నల్గొండ డీసీసీబీ వైస్ ఛైర్మన్ దయాకర్ రెడ్డి

## కాంగ్రెస్‌లోకి కొనసాగుతున్న వలసలు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
రాష్ట్రంలో అధికారపగ్గాలు చేపట్టి ఊపు మీదున్న హస్తం పార్టీ, ఓవైపు ఎన్నికల ప్రచారాలను హోరెత్తిస్తూనే మరోవైపు చేరికల పర్వాన్ని కొనసాగిస్తోంది. ఇతర పార్టీ అభ్యర్థుల రాకను ఆహ్వానించాలని కాంగ్రెస్ పార్టీ నాయకత్వం నిర్ణయించటంతో పలు పార్టీల నేతలు ఒక్కొక్కరుగా గాంధీభవన్ బాట పడుతున్నారు. ఆ దిశగానే ఇవాళ ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ వైస్ ఛైర్మన్, పీఏసీఎస్ స్టేట్ ఫోరం ఛైర్మన్ అయిన ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి కాంగ్రెస్ గూటికి చేరారు. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి దీపాదాస్ మున్షీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి కూడా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీలోకి రావడం చాలా ఆనందంగా ఉందన్నారు ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలతో ప్రజల్లో నమ్మకం ఏర్పడిందని, లోక్ సభ ఎన్నికల్లో హస్తం పార్టీ 12 సీట్లకు పైగా సాధించడం గ్యారెంటీ అని ధీమా వ్యక్తం చేశారు. పార్టీలో కష్టపడిన వారికి ఎల్లప్పుడు ప్రాధాన్యం ఉంటుందని రేవంత్ రెడ్డి చెప్పారని, ఆయన ఆదేశాలను తప్పకుండా పాటించి పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని దయాకర్ రెడ్డి తెలిపారు.





# మండే వేసవిలో.. చల్లని గ్రీన్ ప్రాపర్టీ షో

## హైదరాబాద్ వేదికగా రెండో గ్రీన్ ప్రాపర్టీ షో ● ఈ నెల17న ప్రారంభం కానున్న హరిత స్థిరాస్తి ప్రదర్శన

**విశాలభారతి, హైదరాబాద్ :**

సుస్థిర రెసిడెన్షియల్ ప్రాజెక్టులు, సాంకేతికతను మరోసారి ప్రదర్శించేందుకు ఐజీబీసీ గ్రీన్ ప్రాపర్టీ షో రెండో ఎడిషన్‌కు రంగం సిద్ధమైంది. ఈ నెల 17న హైటెక్స్ వేదికగా ప్రారంభించేందుకు సీఐఐఐజీబీసీ సన్నాహాలు చేస్తోంది. సంప్రదాయ భవనాల కంటే ఐజీబీసీ ధృవీకరణ పొందిన గ్రీన్ ప్రాజెక్టుల సంఖ్యను లక్ష్యంగా గతేడాది దేశంలోనే తొలిసారిగా గ్రీన్ ప్రాపర్టీ షోను సీఐఐఐజీబీసీ ఆవిష్కరించింది. ఈ క్రమంలో రెండో ఎడిషన్ ప్రాపర్టీ షోను ఈ నెలలో నిర్వహించనుండగా... దేశంలో జరుగుతున్న రెండో గ్రీన్ ప్రాపర్టీ షో కావడం విశేషం.

విశ్వవ్యాప్తంగా విస్తరిస్తున్న హైదరాబాద్ రియల్ ఎస్టేట్ ఖ్యాతిని పెంచేలా దేశంలోనే తొలిసారిగా ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ గ్రీన్ ప్రాపర్టీ షోను నిర్వహిస్తున్నది. గతేడాది నిర్వహించిన తొలి ఎడిషన్‌కు విశేషమైన ఆదరణ రావడంతోపాటు, పర్యావరణహితమైన నిర్మాణ విధానాలపై అవగాహన పెంచడమే లక్ష్యంగా మరో దఫా ప్రాపర్టీ షోకు ఏర్పాటు చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం, ఐజీబీసీ కలిసి నిర్వహిస్తున్న గ్రీన్ ప్రాపర్టీ షో దేశంలో గ్రీన్ బిల్డింగ్ విధానాలకు విస్తృతమైన అవగాహన కల్పించడంలో భాగంగానే ఈ ప్రదర్శన ఉంటుందని ఐజీబీసీ నేషనల్ వైస్ చైర్మన్ సి శేఖర్ రెడ్డి, ఐజీబీసీ హైదరాబాద్ చాప్టర్ కోఛైర్మన్ జి. శ్రీనివాస్ మూర్తి తెలిపారు.

హరిత భవనాలను ప్రోత్సహించడంలో తెలంగాణ ముందంజలో ఉంది. ఐజీబీసీ గ్రీన్ ప్రాపర్టీ షోను నిర్వహించి రియల్ ఎస్టేట్ రంగంలో పచ్చని, సుస్థిరమైన భవిష్యత్తును పెంపొందించాలని భావిస్తోంది. పర్యావరణ పరిరక్షణ, వనరుల సంరక్షణ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వ విస్తృత అవగాహన కల్పించేలా గ్రీన్ ప్రాపర్టీ షో నిర్వహిస్తోంది. భావితరాలు సుస్థిరమైన భవిష్యత్తును పొందేలా గ్రీన్ హోమ్‌లను కొనుగోళ్లను పెంచడమే లక్ష్యంగా గ్రీన్ ప్రాపర్టీ ప్రోత్సహిస్తుండగా... లివింగ్ కమ్యూనిటీలో ఆరోగ్యకరమైన, సంతోషకరమైన జీవితాన్ని గడపడం, ఖర్చు, ఇంధన వనరుల ఆదా, సహజ వనరుల వినియోగం, సహజసిద్ధమైన నీరు, గాలి, వెలుతురు, సమర్థవంతమైన వ్యర్థాల నిర్వహణ వంటి అంశాలతో గ్రీన్ బిల్డింగ్ ప్రాజెక్టులను హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో ప్రోత్సహిస్తోంది. దీంతో సుస్థిరమైన జీవనవిధానం అలవాటు కావడంతోపాటు, పర్యావరణ సంరక్షణకు రియల్ ఎస్టేట్ రంగం వేదిక కానుంది.







### దేశంలో గ్రీన్ బిల్డింగ్ మూమెంట్

గ్రీన్ ప్రాపర్టీ షోతో దేశంలో గ్రీన్ బిల్డింగ్ ఉద్యమానికి విశేషమైన ఆదరణ వస్తుందని ఐజీబీసీ నేషనల్ వైస్ చైర్మన్ సి. శేఖర్ రెడ్డి అన్నారు. "ఐజిబిసి గ్రీన్ ప్రాపర్టీ షో రెండో ఎడిషన్ వివరాలను వెల్లడించిన ఆయన ఐజీబీసీ గ్రీన్‌రేటెడ్ ప్రాజెక్టులను సగర్వంతో ప్రదర్శించే వేదిక ఈ స్థిరాస్తి ప్రదర్శన ఉంటుందన్నారు. నగరవాసుల నుంచి అనూహ్యమైన స్పందన వస్తుండటంతో... సుస్థిరమైన అభివృద్ధికి ఇదొక వేదిక అవుతుందన్నారు. గ్రీన్‌రేటెడ్ ప్రాజెక్టులకు క్రమంగా డిమాండ్ పెరుగుతున్న క్రమంలో... ప్రపంచం ఎదుర్కొంటున్న పర్యావరణ అవసరాలను తీర్చడంలో ఐజీబీసీ తనవంతు పాత్రను పోషిస్తుందన్నారు. గతేడాది హైదరాబాద్ వేదికగా దేశంలోనే మొట్టమొదటిసారిగా నిర్వహించిన ఐజీబీసీ గ్రీన్ ప్రాపర్టీ షో తొలి ఎడిషన్‌కు భారీ స్పందన వచ్చిందని ఐజీబీసీ హైదరాబాద్ చాప్టర్ కోఛైర్మన్ శ్రీ శ్రీనివాస్ మూర్తి అన్నారు. గ్రీన్ కాన్సెప్ట్ ప్రాజెక్టులకు కొనుగోలుదారులు ఆసక్తిచూపడంతో... బిల్డర్లు కూడా మొగ్గుచూపుతున్నారని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా గ్రీన్ బిల్డింగ్ విధానాలను అనుసరిస్తున్న ప్రపంచ దేశాల్లో భారత్ రెండో స్థానంలో ఉందని, తెలంగాణలో 825 కంటే ఎక్కువ ప్రాజెక్టులు ఉన్నాయన్నారు.

**ఐజీబీసీ గ్రీన్ ప్రాపర్టీ షో 2024**

**2వ ఎడిషన్:**

**నిర్వహణ తేదీ:**
17, 18, & 19 మే 2024

**సందర్శన సమయం:**
10:00 am - 8:00 pm

**వేదిక:**
హైటెక్స్ ఎగ్జిబిషన్ గ్రౌండ్

### ఐజీబీసీ గ్రీన్ ప్రాపర్టీ షో విశేషాలెన్నో..

మూడు రోజుల గ్రీన్ ప్రాపర్టీ షో (17 నుండి 19 మే 2024 వరకు) గ్రీన్ రెసిడెన్షియల్ ప్రాజెక్టులను ప్రదర్శించనున్నారు. హైదరాబాద్‌లో గ్రీన్ ప్రాజెక్టుల సంఖ్య గణనీయంగా పెరుగుతుండగా... ఇప్పటివరకు ఐజీబీసీ 1.13 బిలియన్ చదరపు అడుగుల గ్రీన్ బిల్డింగ్ స్థలాలను ధృవీకరించింది. సహజ వనరుల పరిరక్షణపై గణనీయమైన ప్రభావం చూపుతోంది. ఐజీబీసీ గ్రీన్ హోమ్‌లు శక్తి వినియోగాన్ని 30% వరకు, నీటి వినియోగాన్ని 20% వరకు తగ్గించేలా నివాసితులకు గణనీయమైన ఖర్చులను ఆదా చేస్తోంది. సుస్థిర పద్ధతులు, వ్యర్థాల నిర్వహణ, టెర్రస్ గార్డెనింగ్ ప్రత్యేక అవగాహన సదస్సులను నిర్వహించనున్నారు. 1-10 తరగతుల వరకు చదువుతున్న విద్యార్థులకు 'డ్రీమ్ యువర్ ఫ్యూచర్ ఇన్ ఎ గ్రీన్ హోమ్' అనే అంశంపై డ్రాయింగ్, పెయింటింగ్ పోటీల నిర్వహణ. ఉత్తేజకరమైన బహుమతులతో లక్కీ డ్రా పోటీ వంటి కార్యక్రమాలు ఉంటాయని ఐజీబీసీ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం ఆనంద్, ఐజీబీసీ సీనియర్ కౌన్సెలర్ సందీప్ వుల్లికంటి తెలిపారు. కాగా మరిన్ని గ్రీన్ ప్రాపర్టీ షో విశేషాల కోసం www.greenpropertyshow.com వెబ్‌సైట్‌ను సందర్శించాలని నిర్వహకులు పేర్కొన్నారు.




## వాసవి నిర్మాణాలను ముట్టుకోవద్దు

### ఆదేశాలు జారీ చేసిన హైకోర్టు

**విశాలభారతి, హైదరాబాద్ :**

వాసవి గ్రూప్‌కు చెందిన నిర్మాణాలను కూల్చవద్దని, వాటిని తదుపరి విచారణ వరకు వాటిని ముట్టుకోవద్దని అధికారులకు తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా బాచుపల్లిలోని కోమటికుంట చెరువు శిఖం భూముల్లో వాసవి ఇన్‌ఫ్రా ఎల్ఎల్పీ హైరైజ్ భవనాలను కడుతుందనే దాఖలైన పిల్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. మే 2న జరిగిన హైకోర్టు విచారణలో నిర్మాణాలను నిలిపివేయాలని జారీ చేసిన హెచ్ఎండీఏ ఉత్తర్వులను వాసవి గ్రూప్ సవాలు చేస్తూ హైకోర్టును ఆశ్రయించింది. వాసవి గ్రూప్ చేసిన కౌంటర్ పిటిషన్‌ను విచారించిన హైకోర్టును జూన్ 4న మరోసారి విచారిస్తామని సూచించింది. అప్పటివరకు వాసవి నిర్మాణాలపై ఎలాంటి చర్యలు తీసుకోరాదని, అధికారులకు హైకోర్టు సూచించింది. ఈ వ్యవహారంపై సింగిల్ జడ్జి ఇచ్చిన స్టే ఆదేశాలను అమలు చేయాలని ప్రభుత్వానికి చెప్పడంతో డివిజన్ బెంచ్ అధికారులకు ఆదేశాలు జారీ చేసింది.



## ఖండాంతరాలు దాటిన రియల్ ఖ్యాతి

- సిటీ రియల్ ఎస్టేట్‌లో సింగపూర్ సంస్థ పెట్టుబడులు
- హైటెక్ సిటీలో 2.5 మిలియన్ల చదరపు అడుగుల కమర్షియల్ స్పేస్ కొనుగోలు
- ఫోనిక్స్‌తో ఒప్పందం చేసుకున్న క్లింట్

**విశాలభారతి, హైదరాబాద్ :**

హైదరాబాద్ రియల్ ఎస్టేట్ ఖ్యాతి ఖండాంతరాలను దాటుతోంది. ఐటీ కారిడార్‌లో ఉన్న హాట్ కేకుల్లాంటి కమర్షియల్ స్పేస్ కోసం అంతర్జాతీయ స్థాయి సంస్థలు పోటీపడి మరీ దక్కించుకుంటున్నాయి. వెస్ట్ సిటీకి తలమానికంగా నిలిచే హైటెక్ సిటీలో ఉన్న ఫోనిక్స్ ఐటీ పార్కులో ఉన్న కమర్షియల్ స్పేస్‌ను కొనుగోలు చేసేందుకు కీలక ఒప్పందం కుదిరింది. ఇటీవల కాలంలో హైదరాబాద్ వేదికగా జరిగిన కొనుగోలు ఒప్పందంలోనే ఇదే అతిపెద్ద డీల్ కాగా నిలిచింది. ప్రధాన ఐటీ కంపెనీలు, మల్టీ నేషనల్ కంపెనీలు కొలువుదీరి ఉన్న ఫోనిక్స్ గ్రూప్‌కు చెందిన ఐటీ భవంతుల్లోని 2.5 మిలియన్ల చదరపు అడుగుల విస్తీర్ణంలోని కమర్షియల్ స్పేస్‌ను కొనుగోలు చేసేందుకు సింగపూర్‌కు చెందిన క్యాపిటల్‌ల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్ ముందుకు వచ్చింది. ఈ అగ్రిమెంట్ విలువ సుమారు రూ. 250 కోట్లు పైనే ఉంటుందని రియల్ వర్గాలు చెబుతుండగా... ఇటీవల కాలంలో జరిగిన అతిపెద్ద కమర్షియల్ స్పేస్ సేల్ డీల్ ఇదేనని స్పష్టం అవుతుంది. కొనుగోలు ఒప్పందం ద్వారా హైదరాబాద్ వేదికగా క్యాపిటల్యాండ్ ఇన్వెస్ట్ మెంట్ లిమిటెడ్ ప్రాతినిధ్యం మరింత బలోపేతం కానుంది. ఇప్పటికే క్లింట్ సంస్థకు హైదరాబాద్‌లో మూడు బిజినెస్ పార్కులను డెవలప్ చేస్తోంది. డేటా సెంటర్లను వచ్చే ఏడాది నాటికి అందుబాటులోకి తీసుకువచ్చేలా ప్రాజెక్టులను విస్తరిస్తుంది. గ్లోబల్ సిటీగా విస్తరిస్తున్న హైదరాబాద్ వేదికగా రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులను విస్తరించడమే లక్ష్యంగా లావాదేవీలు నిర్వహిస్తున్నట్లుగా క్లింట్ సీఈఓ సంజీవ్ దాస్‌గుప్తా పేర్కొన్నారు. తమ సంస్థ నుంచి మరిన్ని పెట్టుబడులను హైదరాబాద్‌లో ఉంటాయని స్పష్టం చేశారు. కమర్షియల్, బిజినెస్ పార్కులను డెవలప్ చేసే దిశగా కార్యాచరణ రూపొందించినట్లుగా తెలిపారు.

## వీబీజే రియల్ మోసం

### వీబీజే క్యాప్‌స్టోన్ బిల్డర్స్ ఓనర్ కందుల వీపీ గుప్తా అరెస్ట్


**విశాలభారతి, హైదరాబాద్ :**




బంగారు బాతులాంటి హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో యథేచ్ఛగా మోసాలకు పాల్పడుతున్న మరో బిల్డర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. కొనుగోలుదారుల ఆశలు, సొంతింటి కలలను సాకారం చేయాల్సిన బిల్డర్లే... శఠగోపం పెట్టే క్రమంలో బొక్కబొర్లాపడుతున్నారు. తక్కువ ధరలు, సరసమైన, సౌకర్యవంతమైన ప్రాజెక్టుల పేరిట జనాల నుంచి సొమ్ములు వసూలు చేసి ఉడాయించే క్రమంలో పోలీసులకు చిక్కుతున్నారు. కొనుగోలుదారుల బలహీనతలను ఆసరా చేసుకుంటూ అక్రమాలకు పాల్పడుతున్న బిల్డర్లు ఇప్పటికే అరెస్టు చేయగా... అదే తరహాలో తప్పుడు ల్యాండ్ డాక్యుమెంట్లతో డబ్బులు వసూలు చేసిన వీబీజే క్యాప్‌స్టోన్ బిల్డర్స్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ యజమాని కందుల వెంకటప్రసాద్ గుప్తా, అతని భార్య అనురాధను సెంట్రల్ క్రైం స్టేషన్ పోలీసులు అరెస్టు చేసి జైలుకు తరలించారు. సైనిక్‌పురికి చెందిన మోపిదేవి మహాలక్ష్మి ఫిర్యాదుతో విషయం వెలుగులోకి రాగా, ఆమె వద్ద రూ. 12 కోట్లు వసూలు చేసి తప్పుడు ధృవీకరణ పత్రాలు కలిగిన ఫ్యాబ్రికేటెడ్ ప్లాట్‌ను అప్పగించినట్లుగా పోలీసులను ఆశ్రయించింది. కాప్రాలోని లక్ష్మినగర్ కాలనీ వెల్ఫేర్ సొసైటీలో వీబీజే క్యాప్ స్టోన్ బిల్డర్స్ సంస్థ ఓ ప్లాట్లను తక్కువ ధరకు విక్రయిస్తున్నానని చెప్పి... 15 మంది బాధితుల వద్ద రూ. 12.35 కోట్లు వసూలు చేసింది. కానీ ఐదేళ్లు గడిచిన తర్వాత ఫ్యాబ్రికేటెడ్ డాక్యుమెంట్లను కట్టబెట్టి చేతులు దులుపుకొనే క్రమంలో... అసలు విషయం బయటకు రావడంతో బాధితులు పోలీసులను ఆశ్రయించారు. దీంతో విచారణ చేసిన సీసీఎస్ పోలీసులు నిందితులను అరెస్టు చేశారు. హైదరాబాద్ వేదికగా ఇటీవల కాలంలో రియల్ మోసాలు జరుగుతూనే ఉన్నాయి. బిల్డర్లను చెప్పే మాటలను పడిపోతూ కష్టపడి సంపాదించుకుంటున్న డబ్బులను ఇలా కోల్పోతున్నారు. ఇదీ హైదరాబాద్ మార్కెట్‌కు ఏమాత్రం మంచిది కాదనీ, భవిష్యత్తులో మోసాలకు తావు లేకుండా రియల్ ఎస్టేట్ రంగాన్ని తీర్చిదిద్దేలా పాలనయంత్రాంగం చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు. అయితే మార్కెట్‌లో పెట్టుబడి పెట్టే ముందే సంబంధిత ప్రాజెక్టు, బిల్డర్ ప్రొఫైల్, డాక్యుమెంట్లను సరిచూసుకుని స్థిరాస్తులను కొనుగోలు చేయాలని, ఆదరబాదరగా పెట్టుబడి పెట్టాల్సిన అవసరమే లేదని నిపుణులు సూచిస్తున్నారు. అదేవిధంగా ఓపెన్ ప్లాట్లను కొనుగోలు చేసేందుకు అందుకు సంబంధించిన నిర్మాణ, లింక్ డాక్యుమెంట్ల గురించి తెలుసుకోవాలని సూచిస్తున్నారు.

## కొండలపై ఇళ్లు... అందాల హరివిల్లు

జంటనగరాల్లో ఉన్న కొండలు, గుట్టలపై నివాస గృహాల నిర్మాణ సంస్కృతి ఇటీవల పెరిగింది. అందం, ఆకర్షణతో పాటు ఎత్తైన ప్రదేశంలో నివసిస్తున్నామన్న ప్రత్యేక అనుభూతి, చుట్టుపక్కల ఆహ్లాదాన్ని ఆస్వాదించడానికి.. కొండల మీద నిర్మించిన ఇళ్లు వేదికలవుతున్నాయి. అనుమతుల సమస్య లేకుండా..: బండలు, కొండలు ఉన్న ప్రాంతాల్లో భూమిని చదును చేయడం శ్రమతో కూడుకున్న పని. పైగా ఒక్కోసారి పేలుడు పధార్థాలను సైతం వాడాల్సి వస్తుంది. దీనికి పోలీస్ అనుమతి తప్పనిసరి. నివాస ప్రాంతాల్లో అయితే బండలను పేల్చేందుకు పేలుడు పధార్థాలను వినియోగించడానికి అనుమతులు లభించవు. పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రజలు ఆక్షేపణ వ్యక్తం చేస్తే అదొక సమస్యగా మారుతుంది. దీంతో భవన నిర్మాణం చేపడుదామనుకున్న వారు కొండను యథావిధిగా ఉంచి దానిపైనే ఫిల్లర్లు వేసి ఇళ్లను నిర్మిస్తున్నారు. గాలి, వెలుతురు ధారాళంగా వచ్చే ఈ తరహా నిర్మాణాలకు పలువురు ఆసక్తి చూపిస్తున్నారు. అంతేకాకుండా కట్టుబడి దృఢంగా ఉంటుందని ఇటువైపు మొగ్గు చూపుతున్నారు. ప్రకృతి వైపరీత్యాలకు చెక్కుచెదరకుండా.. : వాస్తవానికి పేద ప్రజలు కొండలపై ఇళ్లు నిర్మించుకుని ఉండటం మనం చూస్తుంటాం.



విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్




# ముగిసిన రవి అంత్యక్రియలు

■ కన్నీటి వీడ్కోలు పలికిన వంగర గ్రామస్తులు

**భీమదేవరపల్లి విశాల భారతి** ఛత్తీస్‌గఢ్ లోని అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్కౌంటర్ లో మృతి చెందిన మావోయిస్టు నేత రవి అలియాస్ వినయ్, అశోక్ అంత్యక్రియలు శనివారం ముగిశాయి.మండలంలోని స్వగ్రామమైన వంగర గ్రామంలో నిర్వహించిన అంత్యక్రియల్లో వివిధ ప్రాంతాల నుంచి ప్రజా, పౌర సంఘాల నాయకులు హాజరయ్యారు. మృతదేహం గ్రామానికి చేరుకోగానే కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు కన్నీరు మున్నీరుగా విలపించారు. మృతదేహానికి నివాళులర్పించి విప్లవ జోహార్లు తెలిపారు. ఈ సందర్భంగా పౌర, ప్రజా సంఘాల నేతలు మాట్లాడుతూ.. ఎన్కౌంటర్ పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని, డ్రోన్ కెమెరాలతో వారి ఆచూకీ తెలుసుకొని వారిని కాల్చి చంపుతున్నారని ఇలాంటి చర్యలు మానుకోవాలని హెచ్చరించారు. మృతదేహానికి ఎర్రజెండా కప్పి అమర్ రహే అంటూ నివాళులర్పించారు.గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇంటెలిజెన్స్, సివిల్ పోలీసులు మఫ్టీలో అంత్యక్రియలను పర్యవేక్షించారు





# 5 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కష్టాలు, కన్నీళ్ళే మిగిలాయి

■ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

**బాల్కొండ,విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీ అనేక అమలు కానీ హామీలు ఇచ్చి ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చింది. కానీ 5 నెలల పాలనలోనే ప్రజలకు కష్టాలు కన్నీళ్లు మిగిలాయని మాజీ మంత్రి,బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. శనివారం నియోజకవర్గంలోని భీమ్‌గల్ మండలం బెజ్జోర,పిప్రి గ్రామాలలో ఉపాధి హామీ కూలీల దగ్గరకు వెళ్లి నిజామాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ తరుపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 100 రోజుల గడువు దాటి 140 రోజులు అయినా ఎందుకు హామీలు అమలు చేయడం లేదని వేముల ప్రశ్నించారు. 5 రోజుల్లో పసుపు బోర్డు తీసుకొస్తానని మాటిచ్చిన అరవింద్ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికి పసుపు బోర్డు తేలేదు. అలాంటి వ్యక్తికి ఈ ఎన్నికల్లో ఎందుకు ఓట్లు వేయాలో ప్రజలు ఆలోచన చేయాలని కోరారు. కాబట్టి మీ ఓటును కారు గుర్తుకు వేసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ను గెలిపిస్తే ప్రజల తరపున ఇద్దరం పోరాడుతామని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆర్థిక సహాయం అందజేసిన సునీల్ కుమార్

**బాల్కొండ,విశాలభారతి:** బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండలం లక్కోరా గ్రామానికి చెందిన గట్టు మమతా ఇటీవలే మరణించారు.ఈ విషయాన్ని తెలుసుకున్న బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపాన్ని తెలిపారు.అలాగే వారి కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సారెడ్డి,దామోదర్ గౌడ్, ఆత్మా,చరణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యం

**భీమదేవరపల్లి విశాల భారతి**మండలం లోని పలు గ్రామాల్లో శనివారం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ కు మద్దతుగా పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ముమ్మర ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి కేసీఆర్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓటు అభ్యర్థించారు. నేడు ముల్కనూర్ అంబేద్కర్ కూడలిలో జరిగే బీఆర్ఎస్ కార్నర్ మీటింగ్ కి పెద్ద ఎత్తున తరలిరావాలని మండల సీనియర్ నాయకుడు ఎల్తురి ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వీరభద్ర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ మడిశెట్టి కుమారస్వామి, మండల యూత్ అధ్యక్షుడు ఎర్రోజు వినయ్, రంజిత్ కృష్ణ, కార్తీక్, రమేష్, సురేష్, సిద్ధమల్ల విజయ్, శ్రీకాంత్, రాజు, స్వామి, రంజిత్, రాము, తదితరులు పాల్గొన్నారు.



# ప్రచారంలో దూసుకుపోతున్న బీజేపీ

■ ఎంజెఆర్ నాయకత్వంలో భారీగా చేరికలు

**కల్వకుర్తి విశాల భారతి** ఊరుకొండ మండలంలో బిజెపి చాప కింద నీరుల విస్తరిస్తోంది. బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి నాయకత్వంలో మండలంలోని గ్రామాల్లో ప్రజలు బిజెపికి జేజేలు కొడుతున్నారు. శుక్రవారం రాత్రి ఉరుకొండ మండల పరిధిలోని జగబోయినపల్లి గ్రామంలో మహబూబ్నగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి డీకే అరుణకు మద్దతుగా ఎం జె ఆర్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముచ్చర్ల జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోని ప్రజలు మళ్లీ నరేంద్ర మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని తెలిపారు. దేశ ప్రగతిని ఉన్నత స్థాయిలో నిలిపిన నరేంద్ర మోడీని ఇతర దేశాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రంలో అమలకు నోచుకోని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఆ హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. మహబూబ్నగర్ పార్లమెంటు నియోజకవర్గం లో డీకే అరుణ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఆయన వెంట బిజెపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# మోడీ నాయకత్వంలోనే దేశం సమగ్ర అభివృద్ధి

■ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నీరుకంటి రాఘవేందర్ గౌడ్

**కల్వకుర్తి, విశాలభారతి** దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని దేశ ప్రజలు మళ్లీ నరేంద్ర మోడీని ప్రధానమంత్రి చేయడానికి కంకణబద్ధులై ఉన్నారని నాగర్కర్నూల్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు నీరుకంటి రాఘవేంద్ర గౌడ్ అన్నారు. కల్వకుర్తి మున్సిపాలిటీ 1వ వార్డు విద్యానగర్ లో నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి భరత్ ప్రసాద్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటి ప్రచారంలో ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని అన్నారు ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రజలు మోడీనే మళ్లీ ప్రధాని కావాలని కోరుకుంటున్నారని అన్నారు .ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నరేష్ గౌడ్, గంగాధర్ చారి, రాజు, సాగర్, శ్రీకాంత్, గణేష్, సాయిచరణ్ తదితరులు పాల్గొన్నారు.



# రాణి రుద్రమదేవి మతిభ్రమించి మాట్లాడుతున్నారు

**భీమదేవరపల్లి విశాల భారతి** రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పై అసత్య ఆరోపణలు చేసిన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి మతిభ్రమించినట్లు మాట్లాడుతున్నారు అని మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉష కోయిల ప్రకాష్,గజ్జెల రమేష్ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నున్సావత్ భాస్కర్ నాయక్ భాస్కర్ ఆరోపించారు. శనివారం మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. మంత్రి పొన్నం ప్రభాకర్ ఓ ట్రావెల్స్ అధినేత నుంచి రూ.కోటిన్నర విలువైన కారు తీసుకున్నారని, ఎన్టీపీసీ నుంచి బూడిద తరలించే లారీలను అడ్డగించి కాంట్రాక్టర్ను బెదిరించి రూ.2 కోట్లు వసూలు చేశాడని,కరీంనగర్ పార్లమెంట్ టికెట్ అమ్ముకున్నారని ఇటీవల ఓ ప్రెస్ మీట్ లో రాణి రుద్రమదేవి నిరాధార ఆరోపణలు చేయడం హేయమైన చర్య అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రతిష్టకు భంగం కలిగేలా, ఆయన అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తల మనోభావాలు దెబ్బతినేలా నిరాధార ఆరోపణలు చేసిన ఆమె బహిరంగ క్షమాపణ చెప్పాలని లేనియెడల భౌతిక దాడులు తప్పవని గజ్జెల రమేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజకుమార్ పూర్ణచందర్ అనిల్ పాల్గొన్నారు.



# కాంగ్రెస్ నాయకులవి వట్టి మాటలే

■ ప్రజా సమస్యలు పట్టని సీఎం

■ బిజెపి సీనియర్ నేత యెన్నం శేఖర్ రెడ్డి

**కల్వకుర్తి, విశాల భారతి** కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి కుంభకోణాలు చేయడం తప్ప ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏనాడూ కనీస ప్రయత్నం చేయలేదని బిజెపి సీనియర్ నేత యెన్నం శేఖర్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వగ్రామానికి కూతవేటు దూరంలో ఉన్న జూపల్లి గ్రామానికి చెందిన నిండు గర్భిణి పురిటి నొప్పులతో ఆసుపత్రికి వెళితే కల్వకుర్తి ఆసుపత్రి నుంచి హైదరాబాద్లోని పలు ఆసుపత్రుల చుట్టూ రోజంతా తిప్పడం జరిగిందని ఏ ఆసుపత్రిలోనూ గర్భిణికి కాన్పు చేయలేదని ఆయన విమర్శించారు. ప్రభుత్వ వైద్యుల నిర్లక్ష్యంతో నిండు గర్భిణి ప్రాణాలు వదిలిందని ఆమెకు పుట్టిన ఇద్దరు పిల్లలు ప్రస్తుతం అనాధలుగా మారే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నారి కోసం ఏడాది పాటు ప్రతి నెల రూ.3 వేలు తన వంతుగా ఆర్థిక సాయం అందించనున్నట్లు ఈ సాయం చిన్నారి కుటుంబ సభ్యులకు ప్రతినెల అందించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వసతులు కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలని లేదంటే బిజెపి ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేయనున్నట్లు శేఖర్ రెడ్డి హెచ్చరించారు.



# కష్టపడ్డ కార్యకర్తకు దొరకని సముచిత స్థానం

■ కాంగ్రెస్ పార్టీలో వర్గ పోరు సర్ది చెప్పిన ఎమ్మెల్యే మందుల సామేల్

**నూతనకల్, విశాలభారతి:** భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామిల్ పిలుపునిచ్చారు. నూతనకల్ మండలం ఎర్రబాడు ఎక్స్ రోడ్డు లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించరు. ఈ సందర్భంగా మందుల శామ్యూల్ మాట్లాడుతూ ఈనెల 13వ తేదీన జరగనున్న పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా దిశా నిర్దేశం కోసం ఈ సమావేశం నిర్వహించడం జరిగిందని కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం ప్రతి కార్యకర్త కష్టపడి ఒక సైనికుల పని చేయాలని సామెల్ కాంగ్రెస్ కార్యకర్తలను కోరారు. కాంగ్రెస్ పార్టీ కోసం గత పది సంవత్సరాల నుంచి అహర్నిశలు శ్రమించిన వారిని వదిలేసి, నిన్న మొన్న పార్టీలో చేరిన వారిని ఆహ్వానించడంతో కార్యకర్తలు అసహనానికి గురయ్యారు. కష్టపడ్డది మేము వేదికల పై భోగాలు అనిపించే ది మనకు వ్యతిరేకంగా ప్రచారం నిన్న మొన్న పార్టీలో చేరిన వారా ఇదెక్కడి న్యాయమని కాంగ్రెస్ నాయకులను నిలదీశారు.పార్టీలో కష్టపడి పనిచేసి పార్టీ అభివృద్ధికి పాటుపడి, అహర్నిశలు శ్రమిస్తూ కేసులపాలై ఎన్నో బాధలను అనుభవించిన నాయకులను కార్యకర్తలను పక్కన పెట్టడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలోకి కార్యకర్తలను తప్ప ఏ ముఖ్య నాయకులను తీసుకోవద్దని మండలంలో ఎన్నో వివాదాలు చోటు చేసుకుంటున్నా ,ముఖ్య నాయకులను పార్టీలోకి చేర్చుకోవడంతోపాటు వారికే వేదికపై స్థానం కల్పిస్తున్నారని పార్టీ కోసం శ్రమించిన వారికి ఎలాంటి గుర్తింపు ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, రాష్ట్ర నాయకులు జెన్నారెడ్డి వివేక్ రెడ్డి, స్థానిక మండల అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి కార్యదర్శులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



# జీవన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

■ ముత్యాల సునీల్ కుమార్

**బాల్కొండ,విశాలభారతి:** నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ అన్నారు. బాల్కొండ నియోజకవర్గం మోతే,సికింద్రాపూర్,గోన్‌గొప్పుల గ్రామాలలో ఉపాధి హామీ కూలీల దగ్గరకు వెళ్లి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు.ఈ సందర్భంగా ముత్యాల సునీల్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం వచ్చిన నాలుగు నెలల్లో ఐదు గ్యారంటీ పథకాలను అమలు చేసామని అన్నారు. అర్హులైన అందరికీ ప్రభుత్వ పథకాలు అందించే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. ఎంపీ ఎన్నికల్లో మాయమాటలు చెప్పి గెలుపొందిన అరవింద్,అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లు అడిగినా బిజెపి పార్టీ వారు ఒకసారైనా మీ గ్రామానికి వచ్చారా అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొదిరే స్వామి,బిసి సెల్ అధ్యక్షుడు రాజు,బాల్కొండ నియోజకవర్గం యువజన అధ్యక్షుడు నాగేంద్రబాబు తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# హజ్ యాత్రకులకు వ్యాక్సినేషన్...!

**వనపర్తి విశాల భారతి:** హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులకు జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు ఆదేశాల మేరకు శనివారం హెల్త్ క్యాంపు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో హజ్ యాత్రికులకు హెల్త్ క్యాంపులో వివిధ రకాల పరీక్షలు నిర్వహించి వ్యాక్సిన్ వేశారు. 11 మంది హాజీ యాత్రికులకు మూడు వ్యాక్సిన్ చొప్పున వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ లో మాట్లాడుతూ... హజ్ యాత్రకు వెళ్లే ప్రయాణికులకు సురక్షితంగా వెళ్లేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. హజ్ లో వాతావరణ మార్పులు అనుగుణంగా మనం నడుచుకోవాలని , మధుమేహం, బిపి, షుగర్, స్వీయ నియంత్రణ చాలా ముఖ్యమని గుర్తు చేశారు. ఈ హెల్త్ క్యాంపులో డాక్టర్ పరిమళ, మధు, చంద్రయ్య , అశోక్, నర్సింగ్ రావు, రత్నాకర్, రాము తదితరులు పాల్గొన్నారు




# ఓటర్లను ప్రభావితం చేసే వీడియోలు, సందేశాలను అభ్యర్థి ఖాతాలో జమ చేయాలి

**వనపర్తి విశాల భారతి:**సోషల్ మీడియా ద్వారా ఓటర్లను ప్రభావితం చేసే వీడియోలను, సందేశాలను పకడ్బందీగా పసిగట్టి అభ్యర్థి వ్యయ ఖాతాలో జమ చేయాలని నాగర్ కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు సౌరబ్ అధికారులను ఆదేశించారు. శనివారం నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం వ్యయ పరిశీలకులు సౌరబ్ వనపర్తి జిల్లాను సందర్శించి జిల్లా కలెక్టర్ తో సమావేశం అయ్యారు. అనంతరం వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గాంగ్వార్ తో కలిసి మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ ద్వారా ప్రకటనలు, పెయిడ్ న్యూస్, సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలను ఏ విధంగా పర్యవేక్షిస్తున్నారు, ఇప్పటి వరకు ఎన్ని ప్రకటనలు గుర్తించారు. సమీకృత కంట్రోల్ రూమ్ ను పరిశీలించిన ఆయన ఎఫ్.ఎస్ టి, ఎస్.ఎస్.టి బృందాల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎన్నికల నియమావళి ఖచ్చితంగా అమలు చేయాలనీ షాడో రిజిస్టరు ను ఎప్పటికప్పుడు పరిశీలించి తమ వద్ద ఉన్న రికార్డులతో సరిచూసుకోవాలని ఆదేశించారు. పోటీలో ఉన్న అభ్యర్థుల ఖర్చు,ఎన్నికల వ్యయ లెక్కింపు పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇందులో అదనపు కలెక్టర్ సంచిత గంగ్వార్, ఎ.ఒ భాను ప్రకాష్, డీపీఅర్ఓ సీతారాం నాయక్,తదితరులు ఉన్నారు.



# హామీల అమలులో సర్కారు విఫలం

■ సునీత జగదీష్ రెడ్డి

**సూర్యాపేట, విశాలభారతి:** ప్రజలకిచ్చిన 420 హామీల అమలులో కాంగ్రెస్ సర్కారు విఫలమైందని సునీత జగదీష్ రెడ్డి విమర్శించారు. శనివారం నల్లగొండ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి కి మద్దతుగా పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తల తొ కలసి గడప గడప కు సునీత జగదీష్ రెడ్డి ముమ్మర ప్రచారం నిర్వహిస్తూ ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గడిచిన నాలుగు నెలల్లో ఒక్కటి మినహా మిగతా వాటిని గాలికొదిలేసి ప్రజలను గందరగోళంలోకి నెట్టిందన్నా రు. ప్రస్తుత ప్రభుత్వం హయాంలో తమ ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజలే మాకు వివరిస్తున్నారు తెలిపారు. కేసీఆర్ హయాంలో రైతుబంధు, రైతుబీమా, రుణమాఫి పారదర్శకంగా జరిగిందన్నారు. అబద్ధాలు ప్రచారం చేసి ఆ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు.కాంగ్రెస్ పాలకుల నిర్లక్ష్యం వల్ల రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి, షాదిముబారక్ వంటి బృహత్తరమైన సంక్షేమ పథకాలు ఆగిపోయి ఆగమవుతున్నామని ప్రజలు వాపోతున్నారని అన్నారు. కరెంటు కోతలు, సాగునీటి ఎద్దడితో అన్నదాతలు అష్టకష్టాలు పడుతున్నారన్నారు. ప్రచారంలో ప్రజల నుండి వస్తున్న అపూర్వ స్పందనే బిఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి సంకేతం అన్నారు. సంక్షేమం తిరిగి పట్టా లెక్కాలంటే బిఆర్ఎస్ కు పట్టం కట్టి భారీ మెజారిటీ తో బిఅరెస్ అభ్యర్థులను గెలిపించాలని సునీత జగదీష్ రెడ్డి కోరారు.

# గ్రామాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి

■ ఎంపీపీ బీరబోలు రవీందర్ రెడ్డి



**సూర్యాపేట, విశాలభారతి** : ప్రస్తుతం ఎండ తీవ్రతలు అత్యధికంగా ఉన్న కారణంగా సూర్యాపేట మండలం లోని అన్ని గ్రామాల కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని సూర్యాపేట మండలం ఎంపీపీ బీరవోలు రవీందర్ రెడ్డి ఆదేశించారు. ప్రజల సంక్షేమం కోసం వెనువెంటనే ఈ చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా ప్రజలు అత్యవసరమైతే తప్ప గృహాలలో నుండి బయటికి రావద్దని కోరారు. వడ దెబ్బ తగలకుండా సాధ్యమైనంత వరకు చల్లటి వాతావరణంలో గడపాలని తెలిపారు. తప్పనిసరి పరిస్థితుల్లో బయటికి వచ్చేవారు తలకు టవల్ కట్టుకోవాలని అదేవిధంగా వీలుంటే గొడుగు తప్పనిసరిగా వాడాలని చల్లని నీటిని ఎప్పుడూ వెంట ఉంచుకోవాలని సూచించారు. శీతల పానీయాలు తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు అశ్రద్ధ చేయకుండా వెంటనే డాక్టర్ ను సంప్రదించాలన్నారు.



# ఒక్క అవకాశం ఇవ్వండి

■ ఖమ్మం వరంగల్ నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి కర్నె రవి

**మణుగూరు, విశాలభారతి** : ఒక్క అవకాశం ఇవ్వండి నిరుద్యోగులకై నిత్య పోరాటం చేస్తాను అని ఎమ్మెల్సీ అభ్యర్థి కర్నె రవి అన్నారు. వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రులు ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో స్వతంత్ర అభ్యర్థి కర్నె రవి శనివారం నాడు నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగుల డిగ్రీ,పీజీ ఉన్నత చదువులు చదువుకోని ఉద్యోగులు లేక నిరుద్యోగుల బతుకు తెరువు కోసం పొట్ట చేత పట్టుకుని కూలీ పనులకు వెళ్తున్నారని, గత పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి కార్పొరేట్ విద్యాసంస్థలు అదినేత నిరుద్యోగుల తరఫున గెలిచిన శాసనమండలిలో ఏ రోజు నిరుద్యోగుల తరపున శాసనమండలిలో మాట్లాడింది లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రిటైర్మెంట్ అయిన ఉద్యోగులను తిరిగి వివిధ శాఖల్లో తీసుకుని నిరుద్యోగుల పొట్టకొడుతున్నా నోరు మూసుకుని కూర్చుంటే అడిగే వాళ్ళు ఎవరూ లేరని, నోటు తీసుకుని ఓటు వేసే పట్టభద్రులు ఇప్పుడు అయినా ఆలోచించండన్నారు. వరంగల్ ఖమ్మం నల్గొండ జిల్లాల్లో 4,61,806 నాలుగు లక్షల ఆరవై ఒక్క వేల ఎనిమిది వందల ఆరు మంది పట్టభద్రులు ఆలోచన చేయాలి అని అన్నారు. దేశంలో ఉపాధికి సంబంధించి చాలా విచిత్రమైన పరిస్థితుల్లో పట్టభద్రులు ఉన్నారని, చదువుకున్న నిరుద్యోగులు ఇబ్బంది పడ్తున్నారని తెలిపారు. ఇకనైనా నిరుద్యోగ యువత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ మాయలో పడకుండా, అసలైన పోరాటం చేసే తనలాంటి నిరుద్యోగ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.



# తులం బంగారం ఏమైంది

■ బిజెపి కాంగ్రెస్ పార్టీలు దొందు దొందే
■ ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

**ఆర్మూర్, విశాల భారతి** ఉమ్మెడ , మాయాపూర్ గ్రామాలలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ అధ్యక్షులు జీవన్ రెడ్డి గ్రామీణ ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బాజీరెడ్డి గోవర్ధన్ గెలిపించాలని ఓటర్లను కోరారు. కాంగ్రెస్ పార్టీ పెండ్లి అయిన ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తానని మోసం చేసిందని గుర్తు చేశారు. ఆర్మూర్ ఎమ్మెల్యే ప్రజలను పట్టించుకోవడంలేదని అన్నారు. బిజెపి కాంగ్రెస్ పార్టీల వైఖరిపై విమర్శలు చేశారు. కార్యకర్తలు గ్రామాలలో గెలిపే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మచ్చర్ల సాగర్, జెడ్పిటిసి ఎర్రం యమునా ముత్యం, ఎంపీటీసీ మక్కూర్ మనోజ్ రావు, తాజా మాజీ సర్పంచ్ మెరుగు అనురాధ సుభాష్ గౌడ్, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ కు తెలంగాణ అంబేద్కర్ సంఘం సంపూర్ణ మద్దతు

**భీమదేవరపల్లి విశాల భారతి** తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతరాజు లాలయ్య ఆదేశాల మేరకు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర వ్యాప్తంగా సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ తెలిపారు. మండలంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీజేపీ ఎస్సీ వర్గీకరణ పేరుతో కపట కమిటీలతో కాలయాపన చేసి మాదిగలకు అన్యాయం చేయాలని చూస్తుందని ఆరోపించారు. మాదిగలంతా ఏకమై దళితుల వ్యతిరేక పార్టీ బీజేపీని గద్దె దించాలని అన్నారు. రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు కాంగ్రెస్ పార్టీ 17 స్థానాల్లో గెలుపు లో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొన్నాల ఫ్రాన్సిస్, గంగారపు రవి, తిరుమల చంద్రమౌళి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ పొదుపు, ప్రమాదాలపై అవగాహన



**సిరికొండ, విశాల భారతి** సిరికొండ మండల కేంద్రం తాళ్ల రామడుగు గ్రామంలో విద్యుత్ లైన్మెన్ రాములు శనివారం విద్యుత్ ను ఏ విధంగా ఆదా చేసుకోవాలి. విద్యుత్ ద్వారా ప్రమాదాలు వాటిల్లకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశంపైన లైన్మెన్ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యుత్ వల్ల జరిగే ప్రమాదాలను జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా అరికట్టవచ్చని, రైతు సోదరులు వ్యవసాయ పంపు సెట్లు వినియోగించేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. వర్షాలు కురుస్తున్నపుడు విద్యుత్ స్తంభాలను తాకకూడదని, ఎక్కడైనా విద్యుత్ తీగలు తెగిపడితే విద్యుత్ అధికారులకు వెంటనే తెలియజేయాలనీ, విద్యుత్ ను పొదుపుగా వాడి ఆర్థికంగా బలపడాలని ప్రజలకు సూచించారు.

# అభివృద్ధిపై చర్చకు సిద్ధమా..?

■ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డికి మాజీమంత్రి దామోదర్ రెడ్డి బహిరంగ సవాల్
■ రెండెకరాల యజమానివైన నీకు 2 వేల కోట్లు ఏవిధంగా వచ్చాయి..?



**సూర్యాపేట, విశాలభారతి:** ఎమ్మెల్యే జగదీష్ రెడ్డికి మాజీమంత్రి దామోదర్ రెడ్డి బహిరంగ సవాల్ విసిరారు. రెండెకరాల యజమానివైన నీకు 2 వేల కోట్లు ఏవిధంగా వచ్చాయని ప్రశించారు. శనివారం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా చివ్వేంల మండలం ఉర్లుగొండ, తుల్జారావుపేట, గుంపులు, తిరుమలగిరి, గుంజలూరు గ్రామాలలో పర్యటించిన మాజీమంత్రి, సూర్యాపేట నియోజకవర్గ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి పర్యటించి కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటువేసి అభివృద్ధికి బాటలు వేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. నాలుగు తరాలుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని రాజకీయాల్లో ముందుకు సాగుతున్నామని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీతోనే గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పున్న బిజెపి యువతను, నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. దేవుని పేరు చెప్పుకొని బిజెపి పార్టీ రాజకీయాలు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం బీఆర్ఎస్ కంటే ముందే ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో అంశాన్ని లేవనెత్తానని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తే కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ ఢిల్లీకి పిలిపించి కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అవుతుందని హామీ ఇచ్చారని, ఆ హామీ ప్రకారమే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిందని చెప్పారు. టిఆర్ఎస్ నాయకులు ఉద్యమాలు చేస్తే తెలంగాణ రాష్ట్రం రాలేదని కాంగ్రెస్ పార్టీ ఇస్తేనే వచ్చిందన్నారు. చెప్పిన ప్రతి హామీని అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లక్ష్యమన్నారు. ఈనెల 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీరారెడ్డి కి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి, చివ్వేంల మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# బోధన రుసుము వెంటనే చెల్లించాలి

**మరిపెడ, విశాలభారతి:** ప్రైవేట్ పారామెడికల్ కళాశాలల అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా ప్రసిడెంట్ డాక్టర్ డోలి సత్య నారాయణ, మరియు రాష్ట్ర అసోసియేషన్ బాధ్యులు రాచకొండ రామచంద్రయ్య ఆధ్వర్యంలో జనసమితి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం ను కలిసి విద్యారంగా ప్రధాన సమస్య అయినా కళాశాలల బోధన రుసుములు గత నాలుగు సంవత్సరంల నుండి ప్రభుత్వం చెల్లించని కారణంగా ప్రైవేట్ కళాశాలల కరెస్పాండంట్లు చాలా అప్పులలో కురుకపోయి కళాశాలలను మూసివేసే పరిస్థితిలో ఉన్నారని, కావున మీరు మాకళాశాలల సమస్యల ను సి.యం రేవంతరెడ్డి దృష్టికి తీసుకెళ్లి ప్రైవేట్ కళాశాలలకు జీవం పోయాలని వారు కోరగా అందులకు కోదండరాం సానుకూలంగా స్పందించి రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ కళాశాలల సమస్యలను ప్రభుత్వం ద్వారా తొందరగా పరిష్కరించి ఒక విద్యావేత్తగా, విద్యార్థుల మరియు యాజమాన్యాల ఫీజు బకాయిలను చెల్లించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరెస్పాండంట్స్ డాక్టర్ ఆర్ శ్రీనివాస్ కోట రఘునాథరెడ్డి జె. సాయికృష్ణ ,ముద్ద మల్లేష్, పుల్లారావు, యం. కరుణాకర్ సజ్జన్ జె. రమేష్, ఎమ్ గణేష్ లు, పాల్గొన్నారు.



# ఎన్నికల నిర్వహణలో ప్రిసైడింగ్ అధికారులదే కీలక పాత్ర

**వనపర్తి విశాల భారతి:** ప్రజాస్వామ్య విలువలు కాపాడటానికి ఎన్నికలను పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహించడం చాలా ముఖ్యమని జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ అన్నారు. రెండవ విడత పోలింగ్ సిబ్బంది ర్యాన్డమైజేషన్ తర్వాత వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గానికి కేటాయించిన పి. ఒ లు సహాయ పి ఓ లకు ఎన్నికల నిర్వహణ, ఈవియంలపై శనివారం ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ రోజున పాటించాల్సిన బాధ్యతలు, చేపట్టాల్సిన చర్యలపై కలెక్టర్, అదనపు కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ.వి.యం ల నిర్వహణలో కానీ, వివిధ రకాల ఫారాలు నింపడంలో కానీ మరేదైనా చిన్న అనుమానం వచ్చినా ఇక్కడే మాస్టర్ ట్రైనర్ ద్వారా నివృత్తి చేసుకోవాలని సూచించారు. పోలింగ్ రోజున మాత్రం ఒక్క తప్పు జరగడానికి వీలు లేదని తెలిపారు. ఏమైనా ఇబ్బందులు వస్తె సెక్టోరియల్ అధికారులకు తెలియజేసి సహాయం పొందాలని సూచించారు. మరో 367 మంది ప్రిసైడింగ్ సహాయ ప్రిసైడింగ్ అధికారులకు మే, 6వ తేదీన శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఈ సారి 19 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున రెండు బ్యాలెట్ యూనిట్లు ఉంటాయని, ఈ.వి.యం ను ఎలా అనుసంధానం చేయాలో ఒకటికి రెండు సార్లు ఇక్కడే చూసుకోవాలని తెలిపారు.

# జిల్లా అంతటా 24 గంటలు పోలీస్ నిఘా

■ ఆకస్మిక రైడ్ లు నిర్వహిస్తున్నాం
■ ఇప్పటివరకు మొత్తం 6.81 కోట్ల విలువ సీజ్ చేశాం
■ అన్ని శాఖల అధికారుల సమన్వయంతో తనిఖీలు.
■ రాహుల్ హెగ్డే ఐపిఎస్



**సూర్యాపేట, విశాలభారతి:** పార్లమెంట్ ఎన్నికలు నిర్వహణలో బాగంగా జిల్లా వ్యాప్తంగా పటిష్ఠమైన తనిఖీలు నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే శనివారం ఒక ప్రకటనలో తెలిపినారు. అంతరాష్ట్ర సరిహద్దు వెంట నిఘా ఉంచాం, సరిహద్దు వెంట, రామాపురం క్రాస్ రోడ్డు వద్ద, మట్టపల్లి బ్రిడ్జి వద్ద, దొండపాడు వద్ద, పులిచింతల ప్రాజెక్ట్ వద్ద, చింత్రియాల వద్ద, బగ్గమాదారం వద్ద అంతరాష్ట్ర ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి అక్రమ రవాణా అడ్డుకుంటున్నమని అన్నారు. ఆంధ్రా రాష్ట్ర అధికారులతో సమన్వయంతో పని చేస్తున్నాం అన్నారు. అలాగే అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ లకు అనుబంధంగా అంతర్ జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్ లు ఎన్ హెచ్ 65 పై టేకుమట్ల వద్ద, బీమారం వద్ద పాతతిరుమలగిరి వద్ద, వెలిషాల వద్ద, మామిల్లగుడెం వద్ద, శాంతినగర్ వద్ద చిల్లేపల్లి వద్ద, కుంటపల్లి వద్ద ఏర్పాటు చేశామని అన్నారు. పారామిలిటరీ సిబ్బంది, ఇతర శాఖలకు చెందిన స్థాయికి అధికారుల సహాయంతో జిల్లా అంతటా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నాము అన్నారు.

# ఓటు వేయడం పౌరుల హక్కు

**సీపీ తరుణ్ జోషి ఐపీఎస్**



**రాచకొండ, విశాలభారతి:** త్వరలో జరగనున్న లోక్ సభ ఎన్నికలలో ఓటు హక్కు ఉన్న ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా ఓటు వేయాలని రాచకొండ కమిషనర్ శ్రీ తరుణ్ జోషి ఐపీఎస్ గారు పిలుపునిచ్చారు. ప్రజలలో ఓటు హక్కు వినియోగం గురించి అవగాహన కల్పించేందుకు లెట్స్ ఓట్ ఎన్జీవో ఆధ్వర్యంలో మల్కాజిగిరి క్రాస్ రోడ్డు నుండి సఫిల్ గూడ పార్కు వరకు రెండు కిలోమీటర్ల లెట్స్ ఓట్ వాకథాన్ ర్యాలీ నిర్వహించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు వేయడం అనేది ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించాలని సీపీ పేర్కొన్నారు.

# సోషల్ మీడియా పై నిఘా పెంచాలి

■ కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి. ఎస్. వెంకట్రావ్

**సూర్యాపేట, విశాలభారతి:** లోక్ సభ ఎన్నికల సందర్భంగా సోషల్ మీడియాలో ఎన్నికలపై వచ్చే పోస్టులను క్షుణంగా పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ తెలిపారు. సోషల్ మీడియాలో నల్గొండ, భువనగిరి పార్లమెంట్ నియోజక వర్గాలకు సంబంధించిన పోటీ చేసే అభ్యర్థులు విమర్శించే విదంగా పోస్టులు చేయరాదని అలా చేసినచో అట్టి గ్రూప్ అడ్మిన్ పై తగు చర్యలు తీసుకోబడతాయని కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన సోషల్ మీడియా ట్రాకింగ్ సెంటర్ ద్వారా పోస్టులను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. సోషల్ మీడియా ప్రచారం పై ముందస్తు అనుమతులు తీసుకోవాలని తెలిపారు. పెయిడ్ న్యూస్, పెయిడ్ ఆర్టికల్స్ ఎప్పటికప్పుడు గుర్తించి వ్యయాన్ని అభ్యర్థి ఖాతాలో జమ చేయాలని సూచించారు. అదేవిదంగా జిల్లాలో ఏర్పాటు చేసిన అన్ని చెక్ పోస్ట్ లలో గట్టి నిఘా పెంచాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. బ్యాంకర్లు డిజిటల్ లావాదేవీలు అలాగే బ్యాంక్ లావాదేవీలు అలాగే పోస్టల్ శాఖ ద్వారా జరిగే లావాదేవీలపై గట్టి నిఘా ఉంచాలని పేర్కొన్నారు.



# వికాస్ ఫార్మసీ కాలేజీలో 'అపోలో గ్రూప్ క్యాంపస్ ప్లేస్ మెంట్'

**సూర్యాపేట, విశాలభారతి:** మున్సిపాలిటీ పరిధిలోని రాయినిగూడెం గ్రామ సమీపంలోని వికాస్ కాలేజీ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ లో శనివారం హైదరాబాద్ అపోలో ఆసుపత్రి గ్రూప్ యాజమాన్యం వారు 'క్యాంపస్ ప్లేస్ మెంట్' ఎంపికలు జరిపారు. ఈ సందర్భంగా బి.ఫార్మసీ ఫైనల్ ఇయర్ విద్యార్థులు సుమారు 40 మందికి ఫార్మసిస్ట్ లుగా ఉద్యోగాలకు ఎంపిక చేస్తూ నియామక పత్రాలు అందజేశారు. ఎంపికైన విద్యార్థులు వచ్చే నెలలో పరీక్షలు ముగిశాక ఉద్యోగాల్లో చేరవలసి ఉంటుంది. వీరికి మొదటి ఆరు నెలల పాటు నెలకు పద్దెనిమిది వేల రూపాయలు వేతనంగా చెల్లిస్తారు. ఆ తరువాత వారి ప్రతిభను బట్టి జీతాలను పెంచుతారు. ముందుగా విద్యార్థిని, విద్యార్థులకు శనివారం ఉదయం రాత పరీక్ష, మధ్యాహ్నం మౌఖిక పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అపోలో ఆసుపత్రి యాజమాన్యం తరపున పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆడెపు రమేష్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కిశోర్, డాక్టర్ నీలమ్మ, సీనియర్ అధ్యాపకులు నటేష్ పాతర్లపాడు ఎంపికలు నిర్వచించారు.

# సోమన్న ఆలయంలో అగ్నిప్రమాదం

■ మంటలను ఆర్పి వేసిన ఫైర్ సిబ్బంది



**పాలకుర్తి, విశాలభారతి:** మండల కేంద్రం లోని శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో శనివారం అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఆలయ శిఖరంపై దట్టమైన పొగతో కూడిన మంటలు చెలరేగాయి. దీంతో ఆలయ ఈవో లక్ష్మీ ప్రసన్న వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. తక్షణమే రంగంలోకి దిగిన అగ్నిమాపక సిబ్బంది మండుటెండలను సైతం లెక్కచేయకుండా మంటలను ఆర్పి వేశారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. కాగా ఈ ప్రమాదంలో ఎలాంటి ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరగలేదని ఆలయ ఈవో లక్ష్మీ ప్రసన్న తెలిపారు.





# అత్తా కోడళ్ళ దెబ్బకు బీఆర్ఎస్ విలవిల

■ పాలకుర్తిలో ఖాళీ అవుతున్న కారు పార్టీ
■ ఝాన్సీ రెడ్డి, యశస్విని రెడ్డి సమక్షంలో భారీగా చేరికలు
■ భారీ మెజారిటీతో కడియం కావ్య గెలవడం ఖాయం

**పాలకుర్తి, విశాల భారతి:** కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి దెబ్బకు పాలకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ విలవిలలాడుతోంది. ప్రత్యర్థులకు అందని వ్యూహాలతో ఎంపీ ఎన్నికల ప్రచారంలో అత్తా కోడలు దూసుకుపోతున్నారు. తమ పదునైన ఉపన్యాసాలతో బీఆర్ఎస్ నేతలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారు. రాబోయే ఐదేళ్లలో నియోజకవర్గాన్ని ఏ విధంగా అభివృద్ధి చేయాలనుకుంటున్నారో ప్రజలకు వివరిస్తూ వారి మన్ననలు పొందుతున్నారు. ఈ నేపథ్యంలోనే బీఆర్ఎస్ నుంచి పెద్ద ఎత్తున నేతలు కార్యకర్తలు వారి సమక్షంలో కాంగ్రెస్ లో చేరుతున్నారు. ఈ క్రమంలోనే శనివారం పాలకుర్తి, కొడకండ్ల, పెద్ద వంగర మండలాల్లోని పలు గ్రామాల నుంచి బీఆర్ఎస్ నేతలు, తాజా మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాలకుర్తి మండల కేంద్రంలోని రెడ్డి గార్డెన్స్ లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఝాన్సీ రెడ్డి, యశస్విని రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి రోజు రోజుకు వలసలు పెరుగుతున్నాయని అన్నారు.కారు పార్టీ చేసిన మోసాలకు నియోజకవర్గ ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారని గుర్తుచేశారు. పార్టీలో కొత్తగా చేరిన వారిని కంటికిరెప్పలా కాపాడుకుంటామని, కొత్త పాత తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా పని చెయ్యాలని సూచించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కడియం కావ్యకు అత్యధిక మెజారిటీ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, పాలకుర్తి మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, సీనియర్ నాయకులు ఎర్రబెల్లి రాఘవరావు, కుమార్, శ్రీనివాస్, కృష్ణమూర్తి, పులి గణేష్, హరీష్, యూత్ నాయకులు, మహిళ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.



# అభివృద్ధిని చూసి కాంగ్రెస్ లోకి చేరికలు

- కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు
- వేముల సమక్షంలో చేరిక

**చిట్యాల, విశాలభారతి:** కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి పలు పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలోని కొత్త అమిత్ రెడ్డి ఫామ్ హౌస్ లో లో చిట్యాల మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు సీనియర్ నాయకులు కార్యకర్తలు రాష్ట్ర నాయకులు గుత్తా మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి ఆధ్వర్యంలో కో ఆప్షన్ సభ్యులు పాటి మాధవరెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, గౌడ సంఘం మండల అధ్యక్షులు మారగోని రమేష్ గౌడ్, తెరటుపల్లి హనుమంతు, రంగా వెంకన్న, శుకుర్, నాగరాజు, జగని బిక్షం రెడ్డి, కలకుంట్ల రవి, కుక్కల బిక్షం, పలు గ్రామాలకు చెందిన నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే వేముల వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, జిల్లా నాయకులు పోకల దేవదాస్, మారగోని ఆంజనేయులు గౌడ్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జడల చిన్నమల్లయ్య, నర్రా మోహన్ రెడ్డి,ఎద్దుల పూరి కృష్ణ, రెముడాల లింగ స్వామి కోనేటి కృష్ణ, ఎస్కే నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# సకాలంలో ఉపాధి హామీ నిధులు విడుదల చేయాలి

- సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న
- దంతాలపల్లి సబ్ డివిజన్ కార్యదర్శి చిర్ర యకన్న

**నెల్లికుదుర్, విశాలభారతి:** మండల కేంద్రంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న,సబ్ డివిజన్ కార్యదర్శి చిర్ర యాకన్న పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా లింగన్న, యాకన్న సంయుక్తంగా మాట్లాడుతూ.. కేంద్ర బీజేపీ ప్రభుత్వం క్రమక్రమంగా ఉపాధి హామీ నిధులను తగ్గిస్తూ, పథకాన్ని రద్దు చేసే కుట్ర చేస్తుందన్నారు, కేంద్రం అవలంబించే మొండి వైకరిని రాష్ట్ర ప్రభుత్వం ఖండించకపోగా సమర్థించడం శోచనీయం అని, ఎండను సైతం లెక్కచేయకుండా కుటుంబ పోషణార్థం పనికి పోతుంటే శ్రమకు తగిన ప్రతిఫలం ఇవ్వకుండా ప్రభుత్వం శ్రమ దోపిడి చేస్తుందన్నారు. కూలీలకు కనీస వేతనం కింద 500 రూపాయలు అదేవిధంగా పని ప్రదేశంలో త్రాగునీరు, మెడికల్ కిట్,నీడ వసతి ఏర్పాటు చేయాలన్నారు కనీస ఉపాధి హామీ రోజులను 100 నుండి 200 రోజులకి పెంచాలని డిమాండ్ చేశారు. అధికారులు కొలతల పేరుతో ప్రభుత్వాలకు తలొగ్గి కనీస కూలీ కూడా ఇవ్వడం లేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. వేసవిలో ఎండలను దృష్టిలో పెట్టుకొని కొలతలతో సంబంధం లేకుండా కనీసం 500 రూపాలు కూలీ చెల్లించాలని, పని ప్రదేశంలో మరణిస్తే మరణించిన వ్యక్తి కుటుంబానికి ప్రభుత్వం 50 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి. రెండు వారాలకు ఒక్కసారి డబ్బులు పడేవిదంగా చూడాలన్నారు. వీటితో పాటుగా ఫీల్డ్ అసిస్టెంట్ నుండి మొదలుకొని ఏపిఓ వరకు అందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు ఇరుగు నాగన్న, పివైఎల్ జిల్లా నాయకులు రాజశేఖర్, పిడిఎస్యు జిల్లా నాయకులు గోడిశాల మనోజ్, ఉపాధి కూలీలు రమేష్ నర్సయ్య, భాస్కర్, వెంకన్న, పుల్లయ్య, సంపత్, అనిత, సుజాత, సరిత, దివ్య, యాకమ్మ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.



# క్రమశిక్షణ ఉల్లంఘిస్తే సహించేది లేదు

- టిపిసిసి క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్.

**ఎల్బీనగర్ ,విశాలభారతి:**కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు క్రమశిక్షణతో మెలగాలని, నాయకులు, కార్యకర్తల మధ్య ఏవైనా సమస్యలు ఉంటే అధిష్టాన పెద్దల దృష్టికి తీసుకురావాలని టిపిసిసి క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు. వనస్థలిపురం లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వనస్థలిపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుట్ల నర్సింహా యాదవ్ ని మధుయాష్కి గౌడ్ పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఎన్నికల ప్రచారం చేస్తున్న నరసింహ యాదవ్ పై కొందరు దాడి చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. క్రమశిక్షణ ఉల్లంఘిస్తే ఎంతటి వారిపైనైనా చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికలలో నాయకులు, కార్యకర్తలు అందరూ సఖ్యతతో పని చేయాలని సూచించారు.



# కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డికి ఓటు వేయండి

- సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా
- శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంఛార్జి వి.జగదీశ్వర్ గౌడ్.

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**చేవెళ్ల ఎంపీ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డికి ఓటు వేసి గెలిపించి కాంగ్రెస్ పార్టీకి కానుకగా ఇవ్వాలని ఆ పార్టీ శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ అన్నారు.హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని మిత్ర హిల్స్ కాలనీ అసోసియేషన్ సభ్యులతో అల్పాహారం కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్, టూరిజాం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని,ప్రభుత్వం తరపున అన్ని విధాలా కాలనీలలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు,పదేళ్ల బీజేపీ పాలనలో దేశంలో అభివృద్ధి మాటే లేకుండా పోయిందన్నారు.సంక్షేమ పథకాలు కనుమరుగయ్యాయని అన్నారు.కార్పొరేట్ శక్తుల కోసమే బీజేపీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# బీసీ యువనేత నీలం మధును గెలిపించండి

- మెదక్ ఇంచార్జి మంత్రి కొండా సురేఖ

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా బీసీలను ప్రోత్సహిస్తున్నారని విషయాన్ని గుర్తు చేశారు. దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే బీసీల కులగణన చేపట్టనుందని పేర్కొన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం రాత్రి తెల్లాపూర్ మున్సిపాలిటీ గద్దర్ ప్రాంగణంలో మే డే సభ, కాంగ్రెస్ లో చేరిక కార్యక్రమాన్ని మున్సిపాలిటీ అధ్యక్షులు సిపి రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. అటవీ పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి, మెదక్ పార్లమెంటు ఇంచార్జి కొండా సురేఖ, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్, టీఎస్ఐఐసీ చైర్మన్, సంగారెడ్డి డిసిసి అధ్యక్షులు నిర్మల జగ్గారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తొలుత మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సంధ్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడారు. బిఆర్ఎస్ హయాంలో కేసీఆర్, మంత్రులు, ఎమ్మెల్యేలు దోచుకున్న డబ్బుతో ఈ పార్లమెంట్ ఎన్నికలలో మనకు ముందుకు వస్తున్నారని విమర్శించారు. బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులను బిజెపికి తాకట్టు పెట్టి, తన కూతుర్ని విడిపించుకోవడానికి పార్లమెంట్ ఎన్నికల్లో ముందుకు వచ్చారని మాజీ సీఎం కేసీఆర్ ఉద్దేశించి దుయ్యబట్టారు. ప్రభుత్వం కూలిపోతుందని ప్రకటిస్తున్న కేసీఆర్ మాటల వెనుక కుట్ర దాగుందని పేర్కొన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే తన ఎమ్మెల్యేలను సైతం తాకట్టు పెడతారని విమర్శించారు. అసలు రాజ్యాంగపరంగా ఎమ్మెల్యేల సంఖ్య బలం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా కూలిపోతుందన్న విషయం ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. దుబ్బాక ఎన్నికలలో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు అనేక హామీలు వాగ్దానాలు చేశారని, అటు తరువాత ఆ హామీలు వాగ్దానాలు మరిచిపోయారని మంత్రి సురేఖ పేర్కొన్నారు. 25 ఏళ్లలో మెదక్ ప్రాంతాన్ని పట్టించుకున్న పాలకులు లేరన్నారు. ఇందిరా గాంధీ హాయంలోనే మెదక్ అభివృద్ధి జరిగిందని చెప్పారు. ప్రసిద్ధిగాంచిన మెదక్ పార్లమెంటు నుంచి బిసి బిడ్డకు అవకాశాన్ని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందని, ఈ ఎన్నికల్లో నీలం మధును భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. పటాన్ చెరు నియోజకవర్గ ఇన్చార్జి కాట శ్రీనివాస్ గౌడ్, పటాన్ చెరు ఎలక్షన్ కోఆర్డినేటర్ అశోక్ గౌడ్, కొల్లూరి సత్తయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్ రవీందర్, కౌన్సిలర్లు సరిత శ్రీనివాస్ రెడ్డి, పావని రవీందర్, తూర్పు శ్రీనివాస్ రెడ్డి, అరుణ్ గౌడ్, రాజేష్ గౌడ్, గుల్ల రవి, నవారి శ్రీనివాస్ రెడ్డి, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామ్ రావు, జనరల్ సెక్రెటరీ సుధాకర్ రెడ్డి, మయూరి రాజు గౌడ్, రాంసింగ్ నాయక్, మల్లేష్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్, శశికళ, పసునూరి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

**పదేండ్లలో మీరేమి చేశారో చెప్పాలి..**
ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసింది కాంగ్రెస్ పార్టీ, సమానత్వం చూపే పార్టీ కాంగ్రెస్ పార్టీయేనని పదేండ్ల లో మీరేమి చేశరో? చెప్పాలని ఇంటి అభ్యర్థి నీలం మధు గత పాలకులను ప్రశ్నించారు. పేదలకు భూములు, ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని గుర్తుచేశారు. రాష్ట్రంలో ఆరు గ్యారంటీలను ఎలాగైతే అమలు చేస్తున్నారో దేశంలో కాంగ్రెస్ ప్రకటించిన గ్యారంటీలను అమలుతో అర్హులందరికీ న్యాయం జరుగనుందన్నారు. తనను ఎంపీగా గెలిపిస్తే ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.
**- ఎంపీ అభ్యర్థి నీలం మధు**





# కాంగ్రెస్ పార్టీలో చేరిన తెల్లపూర్ ఇండిపెండెంట్ కౌన్సిలర్ కొల్లూరి భరత్

- మంత్రి కొండా సురేఖ సమక్షంలో 200 మందితో కలిసి పార్టీలో చేరిక
- కాంగ్రెస్ కు రుణపడి ఓటేయ్యాలి.. కొల్లూరి భరత్

**పటాన్ చెరు,విశాలభారతి:**ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఓటేయ్యాలని కౌన్సిలర్ కొల్లూరి భరత్ విజ్ఞప్తి చేశారు. పటాన్ చెరు నియోజకవర్గం తెల్లపూర్ మున్సిపాలిటీ ఇండిపెండెంట్ కౌన్సిలర్ కొల్లూరి భరత్ రాష్ట్ర మంత్రివర్యులు కొండా సురేఖ, మెదక్ పార్లమెంటు అభ్యర్థి నీలం మధు, పటాన్ చెరు నియోజకవర్గ ఇన్చార్జి కాట శ్రీనివాస్ గౌడ్, పటాన్ చెరు ఎలక్షన్ కోఆర్డినేటర్ అశోక్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈసంధ్భంగా ఆయన మాట్లాడారు. ఈ దేశంలో కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిన సంస్కరణల వల్లనే ఈవాళ ఆనేక మందికి ఉద్యోగాలు, ఉపాధి, విద్య, వైద్యం, కుడు, గుడు, ఉండానికి ఇండ్లు వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు సంక్షేమ, అభివృద్ధి పథకాలు పేదలకు ఎంతో మేలు చేసే విధంగా ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే కార్మిక లోకానికి కాంగ్రెస్ పార్టీ ద్వారానే న్యాయం జరుగుతుందన్నారు. దీంతోనే కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. భరత్ తోపాటు సుమారు 200 మంది కాంగ్రెస్ లో చేరారు. మంత్రి వర్యులు కొండా సురేఖ, మెదక్ పార్లమెంటు అభ్యర్థి నీలం మధులు కొల్లూరి భరత్ తోపాటు తన అనుచరులకు కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కొల్లూరి సత్తయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్ రవీందర్, కౌన్సిలర్లు సరిత శ్రీనివాస్ రెడ్డి, పావని రవీందర్, తూర్పు శ్రీనివాస్ రెడ్డి, అరుణ్ గౌడ్, రాజేష్ గౌడ్, గుల్ల రవి, నవారి శ్రీనివాస్ రెడ్డి, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామ్ రావు, జనరల్ సెక్రెటరీ సుధాకర్ రెడ్డి, మయూరి రాజు గౌడ్, రాంసింగ్ నాయక్, మల్లేష్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్, శశికళ, పసునూరి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# మా భూములు మాకు కావాలి

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని నల్లవెల్లి గ్రామ రెవెన్యూ సర్వేనెంబర్ 460లో అసలైన రైతులు కాకుండా వేరొకరుకబ్జా కు వస్తున్నారని పట్టా రైతులు వాపోయారు. రైతులు మాట్లాడుతూ బట్టు కృష్ణారెడ్డి నుంచి 1989 లో గెనమొని రాములు ఆర్ఓఆర్ లో 3 ఎకరాలు 20 గుంటలు అదే సర్వే నెంబర్లలో 2006 సంవత్సరంలో కప్పటి యాదయ్య వద్ద గెనమోని శ్రీనివాస్ గెనమోని గోపాల్ రెండు ఎకరాలు కొనుగోలు చేశారనీ , 45 సంవత్సరాల నుంచి నేటి వరకు గెనమోని రాములు , గెనమోని శ్రీనివాస్ , గెనమోని గోపాల్ సాగు చేసుకుంటున్నారనీ తెలిపారు. నాలుగు సంవత్సరాల క్రితం బొడ్డు పురుషోత్తం రెడ్డి అనే వ్యక్తి తనకు ఈ పొలంలో ఒక ఎకరా ఏడు గంటల భూమి తనకు ఉందని హైకోర్టులో కేసు వేశారనీ చెప్పారు. కానీ శనివారం ఎలాంటి కోర్టు ఆర్డర్స్ లేకుండ దౌర్జన్యంగా కొంతమంది కొంత వ్యక్తులతో వచ్చి కడీలువేసి కబ్జా చేయడానికి ప్రయత్నించారని వాపోయారు. రైతు గెనమోని రాములు ఆయన కుటుంబ సభ్యులను వారితో పాటుగా మరికొంత మందిని అరెస్టు చేసి మాడుగుల పిఎస్ , మరికొంత మందిని మంచాల , యాచారం పిఎస్ కి తరలించారని రైతులు కన్నింటి పర్యతం అయ్యారు.



# ఆర్ఎస్ఎస్ మతోన్మాద బీజేపీని ఓడించండి

- కామ్రేడ్ మోకాళ్ళ మురళీకృష్ణను గెలిపించండి
- ఉపాధి కూలీల వద్ద విస్తృత ప్రచారం నిర్వహిస్తున్న న్యూ డెమోక్రసీ నాయకులు

**బయ్యారం, విశాల భారతి:** రాయికుంట పరిధిలోని వరదయ్యపోడు ప్రాంతంలో పనిచేస్తున్న ఉపాధి కూలీల పని ప్రదేశాలలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అభ్యర్థి కామ్రేడ్ మోకాళ్ళ మురళీకృష్ణ గారి కుండ గుర్తును గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య మాట్లాడుతూ.. దేశంలో ఆర్ఎస్ఎస్ మతోన్మాద బిజెపి ప్రభుత్వం పౌర ప్రజాస్వామిక హక్కులను అణిచివేస్తూ ఫాసిస్టు పాలనను కొనసాగిస్తూ దేశంలోని ఖనిజసంపదను భూములను కార్పొరేట్ సంస్థలకు. బౌలజాతి కంపెనీలకుకట్టబెట్టటానికి చట్ట సవరణలు తీసుకొస్తుందని అన్నారు. తామిచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా అమలు చేయకుండా కాలయాపనచేస్తున్న. అచ్చా దిన్ మంచి రోజులు వస్తాయని చెప్తూ. అరిచేతులో వైకుంతం చూపెట్టిన చందంగా మోడీ సర్కార్ వ్యవహరిస్తుందని విమర్శించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న ప్రజా ఉద్యమాలను, ప్రజాస్వామిక వాదులను ప్రశ్నించే గొంతులను క్రూరమైన నిర్బంధ చట్టాలను ప్రయోగించి అనిచివేస్తూ, దేశంలోని ఖనిజ సంపదను భూములను ఆదాని, అంబానీ లాంటి బడా పెట్టుబడి దారి కంపెనీలకు దారా దత్తం చేయడం కోసమే అటవీ ప్రాంతంలో తరతరాలుగా జీవిస్తున్న ఆదివాసిలను గ్రామాలను ఖాళీ చేయించడానికి కుట్ర పన్నుతున్నారని వారు అన్నారు. సుదీర్ఘ పోరాటాల ఫలితంగాఆదివాసీలు గిరిజన తెగలు సాధించుకున్న హక్కుల చట్టాలను, సవరణల పేరుతో కాలరాశి వేయడానికే, హిందుత్వం పేరుతో మోదీ సర్కార్ మతోన్మాద ఫాసిస్టు పాలనను కొనసాగిస్తుందని అన్నారు. ఈ పరిస్థితుల్లో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ఆర్ఎస్ఎస్ మతోన్మాద బిజెపిని ఓడించాలని పిలుపునిచ్చారు. అనునిత్యం ప్రజల కోసం ప్రజా సమస్యల సాధన కోసం, పౌర ప్రజాస్వామిక హక్కుల కోసంపోరాడే సిపిఎంఎల్ డెమోక్రసీ పార్టీ అభ్యర్థి మోకాళ్ళ మురళి కృష్ణ కుండ గుర్తునే గెలిపించాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో బయ్యారం ఎస్,డిఎల్,సి కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు, మైదాన కార్యదర్శి మాదంశెట్టి నాగేశ్వరరావు, యాతం రమణారెడ్డి, వంగూరి వెంకన్న, గణేష్, మాజీ సర్పంచ్ బంగారి రాజేశ్వరి, కుంజ నర్సమ్మ, యాతం భారతమ్మ, లక్ష్మి, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.



# మానుకోటపై బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం

- టిఆర్ఎస్ తోటే మానుకోట అభివృద్ధి సాధ్యం
- మాజీమంత్రి రెడ్యా నాయక్

**కురవి, విశాలభారతి:** బీబీ నాయక్ గ్రామపంచాయతీలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి రెడ్యా నాయక్ పాల్గొని మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం తోనే మానుకోట అభివృద్ధి సాధ్యమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన కాడ నుంచి టిఆర్ఎస్ ఎన్నో అభివృద్ధిలు చేసిందని ప్రజలకు తెలిసిందే. పార్లమెంట్ అభ్యర్థి మాలోత్ కవితమ్మను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బిఆర్ఎస్ ప్రతి కార్యకర్త కవితమ్మ గెలుపుకై ఒక సైనికుల పని చేసి కవితమ్మను గెలిపించుకోవాల్సిన అవసరం ప్రతి కార్యకర్త పైన ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీబీ నాయక్ తండా గ్రామ పంచాయతీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# కిరాణా షాపులో చోరీ

- 12 తులాల బంగారం, నగదు చోరీ అపహరణ

**పాలకీడు, విశాలభారతి:** కిరాణా దుకాణంలో దొంగలు పడి 12 తులాల బంగారం నగదు చొరికి గురైన ఘటన సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రము లో శని వారం వెలుగు చూసింది. బాధితుడు వెచ్చా చంద్ర శేఖర్ తెలిపిన వివరాల ప్రకారం గత నాలుగు రోజుల క్రితం తమ ప్రకాశం జిల్లాలో ఉన్న బంధువుల ఇంటికి వెళ్లి ఈ రోజు ఉదయం వచ్చి షాప్ తీయగా నగదు కనిపించక పోవడంతో అనుమానం వచ్చి చూసుకోగా సుమారు 12 తులాల బంగారం చోరికి గురైనట్లు గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వగా క్లూస్ టీం వచ్చి వేలిముద్రలను సేకరించారు. ఇటీవల కాలంలో ప్రధాన రహదారిపై ఉన్న షాపులలో సైతం దొంగతనాలు జరగడం వ్యాపారుల లో ఆందోళన చెందుతున్నారు. కొంత కాలం క్రితమే సి సి కెమరాల కోసం వ్యాపారస్తుల నుండి నగదు సేకరించారు.



ఎల్బీనగర్ నియోజకవర్గం, వనస్థలిపురం రెడ్ ట్యాంక్ నుండి బిన్ రెడ్డి నగర్ వరకు జరిగిన బిజెపి విజయ సంకల్ప రోడ్ షో లో మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ తో కలిసి పాల్గొన్న రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, బి.యన్.రెడ్డి డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి




## పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవాల

- **ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్**

**మణుగూరు, విశాలభారతి :** మహబూబాబాద్ (ఎస్టి) పి. సి పరిధిలోని 110 పినపాక (ఎస్టి) అసెంబ్లీ సెగ్మెంట్లలో 250 పోలింగ్ స్టేషన్లకు గాను రెండు బ్యాలెట్ యూనిట్లు అవసరం ఉన్నందున, జిల్లా కేంద్రం స్ట్రాంగ్ రూమ్ నుండి తీసుకొని రావడం జరిగిందని 110 పినపాక (ఎస్టి )అసెంబ్లీ నియోజకవర్గం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ,ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ అన్నారు. శనివారం నాడు భద్రాద్రి కొత్తగూడెం ఈవీఎం లు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ నుండి బూర్గంపాడు తాసిల్దార్ ,ఈవీఎం నోడల్ ఆఫీసర్ అయిన ముజాహిద్ పినపాక నియోజకవర్గం లో 250 పోలింగ్ స్టేషనులకు రెండు బ్యాలెట్ యూనిట్లు తప్పనిసరిగా అవసరం ఉన్నందున, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఆదేశాల మేరకు 312 బ్యాలెట్ యూనిట్లు పోలీసుల రక్షణలో మణుగూరులోని జిల్లా పరిషత్ హై స్కూల్లో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూముకు చేరవేయడం జరిగిందని తెలిపారు. ఎంపీకి పోటీ చేస్తున్న ప్రజాప్రతినిధుల సమక్షంలో బ్యాలెట్ యూనిట్లను పరిశీలించి స్ట్రాంగ్ రూంలో భద్రపరచడం జరిగిందని ఆయన అన్నారు. అనంతరం ఎన్నికల వీధులలో పాల్గొంటున్న సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ సంబంధించిన ఓటర్ స్పెషలిటి కేంద్రాన్ని పరిశీలించి, ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బంది ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన అన్నారు. అనంతరం స్ట్రాంగ్ రూమును, ఓటర్ స్పెషాలిటీ సెంటర్లోని రికార్డులను ఆయన పరిశీలించారు. ఈవీఎం, వివి ప్యాట్స్ భద్రపరిచిన స్ట్రాంగ్ రూమును 24 గంటలు గట్టినిగా ఏర్పాటు చేసి రక్షణ సిబ్బంది అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని ,పొరపాటున కూడా స్ట్రాంగ్ రూమ్ యొక్క వేసిన సిల్ ఎవరు తీయకుండా చూడాలని, బయటి వ్యక్తులు,రాజకీయ ప్రజా ప్రతినిధులు, రెవెన్యూ సిబ్బంది ఎవరు ఈ పరిసరాలలో రాకుండా రక్షణ సిబ్బంది కాపలాకాయాని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తాసిల్దార్ రాఘవరెడ్డి, రెవెన్యూ సిబ్బంది, రాజకీయ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి గడ్డ బీఆర్ఎస్ పార్టీ అడ్డా

- **చేవెళ్ల గడ్డపై మూడో సారి హ్యాట్రిక్ గా బిఆర్ఎస్ జెండా ఎగురవేస్తాం.**
- **శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ.**



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపే లక్ష్యంగా పనిచేద్దామని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. కారు గుర్తుకే ఓటేద్దాం బీఆర్ఎస్ పార్టీనే గెలిపిద్దామని మాదాపూర్ డివిజన్ పరిధిలో ఇంటింటి ప్రచారంలో స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి శనివారం ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భగా ఎంఎల్ఏ గాంధీ మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిచి గులాబీ జెండా ఎగురవేస్తాం ధీమా వ్యక్తంచేశారు.కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని, కాసాని ని అఖండ మెజారిటీతో గెలిపించి కేసీఆర్ కి కానుకగా ఇద్దాం అని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో బిఆర్ఎస్ పార్టీ గెలుస్తూ వస్తుందని,ఈ సారి కూడా పార్టీ అభ్యర్థిని గెలిపించి కేసీఆర్ కి కానుకగా ఇస్తామన్నారు. పార్టీ రెండు సార్లు అవకాశం ఇచ్చిన ఇద్దరు నేతలు ఇప్పుడు ఇతర పార్టీల నుండి పోటీ చేస్తున్నారని ఆ ఇద్దరిని ఓడించటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ప్రజల నుండి వ్యతిరేకత ఎదుర్కొంటుందని, కేసీఆర్ ని ప్రజలు ఇప్పుడు గుర్తు చేసుకుంటున్నారని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తామన్న ఆరు గ్యారెంటీలను ఏ ఒక్క గ్యారెంటీ అమలు చేయలేదని ప్రజలకు వివరిస్తూ, మోసం చేసే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయొద్దని, ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటూ, కాపాడుకుంటూ వచ్చిన పార్టీ మన బీఆర్ఎస్ పార్టీ అని ఎమ్మెల్యే తెలియచేశారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిత్యవసర సరుకులు, గ్యాస్ ధరలను పెంచి సామాన్యుల బ్రతుకులపై గుది బండగా మారిందని,మత రాజకీయాలు చేసి ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం తప్పా ఈ రాష్ట్రానికి చేసింది ఏమీ లేదన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు,మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డ్ మెంబర్లు, ఏరియా కమిటీ మెంబర్లు, బస్తి కమిటీ మెంబర్లు, ఉద్యమకారులు,బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేయోభిలాషులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, మహిళలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.



## వడదెబ్బతో వ్యక్తి మృతి

**నూతనకల్, విశాలభారతి:** వడవు దెబ్బ తగిలి వ్యక్తి మృతి చెందిన ఘటన నూతనకల్ మండలం దిర్శనపల్లి గ్రామంలో జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం దిర్శనపల్లి గ్రామానికి చెందిన గంట వెంకన్న ( 48 )వ్యవసాయ కూలీ కరువు పనికి వెళ్లి ఇంటికి వచ్చాడు.అలసటగా ఉందని కుటుంబ సభ్యులతో తెలిపాడు. వ్యవసాయ బావి వద్దకు వెళ్లి సాయంత్రం 6:30 కు ఇంటికి వచ్చిన తర్వాత మంచినీళ్లు తాగి స్పృహ తప్పి పడిపోయాడు. కుటుంబ సభ్యులు వెంటనే నూతనకల్ ప్రవేట్ హాస్పిటల్ తరలించగా డాక్టర్లూ అప్పటికే మృతి చెందాడని తెలిపారు. వడదెబ్బ తో తీవ్ర ఇబ్బంది పడుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు. మృతునికి భార్య వెంకటమ్మ, ఇద్దరు కుమారుల్లు అన్నమయ్య,విష్ణు ఉన్నారు



## నారా లోకేష్ కి ఘన స్వాగతం పలికిన పవన్

**కడప, విశాలభారతి:** రాజంపేట నియోజకవర్గంలో తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగలం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పసుపులేటి బ్రహ్మయ్య తనయుడు పవన్ కుమార్ ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## సమస్యల పరిష్కారం బీఆర్ఎస్ తోనే సాధ్యం

- **నివేదిత**
- **ఆరో వార్డు ప్రజలతో సమావేశం**

**విశాలభారతి,కంటోన్మెంట్ :** రాష్ట్రములో కెసిఆర్ పాలనలో ప్రతి సమస్యను పరిష్కారం చేసిన ఘనత ఆయనకే దక్కిందని కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత సాయన్న స్పష్టం చేశారు.స్థానిక 6వ వార్డు ప్రజలతో నివేదిత భేటీ అయ్యారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.సాయన్న సేవలను సికింద్రాబాద్ కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఇంఛార్జ్ రావుల శ్రీధర్ రెడ్డి ప్రజలకు వివరించారు.మరో వైపు మాజీ బోర్డు సభ్యులు పాండు యాదవ్ తో కలిసి కాలనీవాసులతో చర్చించారు. కార్తీక్ ఎన్ క్లేవ్ ,కిరణ్ ఎన్ క్లేవ్, రైల్ కాలనీ,జవహర్ రైల్వే కాలనీ వాసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యేగా గెలిచినా వెంటనే ప్రతి సమస్యను పరిష్కారం చేస్తాని నివేదిత హామీ ఇచ్చారు .ఈ ఎన్నికల్లో తనకు మద్దతివ్వాలని కోరారు. ఈసందర్భంగా జనమంతా నివేదిత సాయన్నకు సంపూర్ణ మద్దతు పలికారు.



## "ఎవడురా వాడు మా రాజ్యాంగం మార్చేటోడు" పాట సీడీ ఆవిష్కరణ

- **ఆవిష్కరించిన ప్రో.కాశిం**

**సికింద్రాబాద్ , విశాలభారతి:** ఓయూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శనివారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో ప్రముఖ రచయిత, గాయకుడు కే.ఆర్.బీమసేన రచనలో గ్యాదరి జగన్ పాడిన "ఎవడురా వాడు మా రాజ్యాంగం మార్చేటోడు" పాట సీడీని ఓయూ తెలుగు విభాగం మాజీ హెడ్ ప్రో. కాశిం ఆవిష్కరించారు. అంసా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.మంచాల లింగస్వామి అధ్యక్షతన ఓయూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఓయూ తెలుగు డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ ఖాసీం హాజరై సీడీని ఆవిష్కరించి పాటను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ . "ఇవాళ రాజ్యాంగం పెను ప్రమాదంలో ఉంది. మనువాద భావాజాలం దేశాన్ని తిరోగమన దిశలోకి తీసుకెళ్తుంది. భారత రాజ్యాంగం ద్వారా దేశంలో ప్రతి పౌరుడికి హక్కులు, అవకాశాలు, స్వేచ్ఛ కల్పించిన మహనీయుడు డా.బాబాసాహెబ్ అంబేద్కర్. కుల, మత, వర్ణ, వర్గ విబేధాలు లేకుండా సమానత్వాన్ని ప్రసాదించిన భారత రాజ్యాంగాన్ని ఇవాళ బీజేపీ రద్దు చేసే ప్రయత్నం చేస్తుంది. రాజ్యాంగం మారుస్తామని వారు చేస్తున్న వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ రచయిత, గాయకుడు కే.ఆర్.భీమసేన రాసి పాడిన పాట ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలందరినీ మేల్కొలిపి ఏకం చేసే విధంగా ఉంది. పాటను ప్రతి ఒక్కరు విని, అర్థం చేసుకొని రాజ్యాంగాన్ని రక్షించుకోవడానికి నడుం బిగించాలని" పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు క్రాంతి రాజ్, తెలంగాణ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఎమ్. శ్రీకాంత్ యాదవ్, లా విద్యార్థి సంఘం నాయకుడు ఎమ్.శ్రీకాంత్, అంసా రాష్ట్ర నాయకులు రాహుల్ మధ్నురే, మంచాల శంకర్, గాజుల ప్రశాంత్, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఉదయ్, డిబిఎస్ఏ రాష్ట్ర అధ్యక్షులు జంగిలి దర్శన్, బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు పోతరాజు రవియాదవ్, పాల్గొన్నారు.



## లయోల కాలేజీలో ఈవిఎం కమిషనింగ్

- **రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ గౌతం పోత్రు**

**కుత్బూలాపూర్, విశాలభారతి:** నియోజవర్గం సెగ్మెంట్ పరిధిలో మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికలో భాగంగా 13వ తేది నాడు జరుగు ఎన్నికలకు లయోలా జూనియర్ కళాశాల, అల్వాల్ నందు ఈవిఎం కమిషనింగ్ శనివారం జరిగింది. అలాగే ఆదివారం కూడా జరుగుతుందని ఎన్నికల కమిషన్ అధికారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం మేడ్చల్మల్కాజిగిరి పార్లమెంటరీ నియోజికవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ గౌతం పోత్రు పర్యవీక్షణలో జరిగింది. ఇందులో అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ పులి సైదులు, ఈఆర్ఓ వి.నర్సింలుతో పాటు కుత్బూలాపూర్ నియోజవర్గం సెగ్మెంట్ పరిధిలో ఉన్న కుత్బుల్లాపూర్, గండిమైసమ్మ, బాచుపల్లి మండల తహశీల్దార్లు పాల్గొన్నారు.



## తల్లి గెలుపుకోసం కూతురు ఎన్నికల ప్రచారం

- **ఒకవైపు పాదయాత్ర, మరోవైపు ప్రచారంలో మనీషారెడ్డి**

**విశాలభారతి,కూకట్ పల్లి :** తల్లి ఋణం తీర్చునేందుకు కూతురు ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతుంది. మల్కాజిగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా సునీత మహేందర్ రెడ్డి గెలుపుకోసం వారి తనయ మనీషా రెడ్డి బాధ్యతలు నిర్వాహస్తూ ప్రజల మధ్య నిలిచారు. మల్కాజిగి పార్లమెంట్ పరిధిలోని కూకట్ పల్లి నియోజకవర్గం KPHB 114 డివిజన్ లో ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. పాదయాత్రలు, రోడ్డుషోలతో ప్రచారంలో దూసుకుడు పెంచారు. ఈ కార్యక్రమంలో టీపీపీసీ సెక్రటరీ 114 డివిజన్ కోఆర్డినేటర్ గాలి బాలాజీ ,సంధ్య, మహిళా అధ్యక్షురాలు రజిత, అప్పరావ్, ఫణింద్ర, రాజేష్ గౌడ్, నితీష్ గౌడ్, రంగస్వామి, గంధం రాజు, వనజ,కిరణ్,రాజేష్,లక్ష్మి అరవింద,పిర్ నాయుడు,మల్లీ, రామరావు తదితరులు పాల్గొన్నారు




# ఓటు వజ్రాయుధం

- **డా.నరేష్**
- **ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎన్సీసి క్యాడేట్స్ ప్రచారం**

**సికింద్రాబాద్, విశాలభారతి:** ఓటు హక్కు వినియోగించుకోవాలని నెక్లెస్ రోడ్డులో సైఫాబాద్ ఎన్సీసి క్యాడేట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఓటు వజ్రాయుధం అని ఎన్సీసి ఆఫీసర్ డాక్టర్ పల్లాటి నరేశ్ కోరారు. ఓటు 18 సంవత్సరాలు నిండిన ప్రతీ భారతీయుడు ఓటు హక్కును వినియోగించుకోవాలని,ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరుతూ ఉస్మానియా యూనివర్సిటీ సైఫాబాద్ సైన్స్ కాలేజీ ఎన్సీసి కాడెట్లు ర్యాలీ నిర్వహించి నెక్లెస్ రోడ్డులో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విశ్వ నగరమైన హైదరాబాదులో పోలింగ్ శాతం పెంచాల్సిన అవసరం నగర పౌరుల పైన వుందని విజ్ఞప్తి చేశారు. బుల్లెట్ కంటే బ్యాలెట్ చాలా శక్తివంతమైన ఆయుధమని అన్నారు.



## కంటోన్మెంట్ గ్రేటర్ లో విలీనం

- **సునీత మహేందర్ రెడ్డి**
- **తాగునీటి సమస్య తీర్చుతా**
- **శ్రీగణేష్**

**విశాలభారతి,కంటోన్మెంట్:** ఎన్నికల్లో ప్రజా సమస్యలు పరిష్కారం చేస్తామని కాంగ్రెస్ ఎంపీ,ఎమ్మెల్యే అభ్యర్థులు హామీలు ఇచ్చారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో శ్రీ గణేష్ ఆధ్వర్యంలో స్థానిక 5వ వార్డు వాల్మీకి నగర్,గాంధీనగర్ ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు..ఈ సందర్భంగా పట్నం సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం పేదలను మోసం చేసిందని ఆరోపించారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అర్హులైన అయిన పేదవాళ్లకు ఇవ్వకుండా ధనికులకే ఇచ్చి పేదా ప్రజలకు అన్యాయం చేసారని మండిపడ్డారు.మే 13న జరిగే ఎంపీ, కంటోన్మెంట్ ఉప ఎలక్షన్ లో ఎంపి అభ్యర్థిగా తనను కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థిగా శ్రీ గణేష్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తాము గెలిచిన వెంటనే కంటోన్మెంట్ బోర్డును గ్రేటర్లో విలీనం చేస్తామని హామీ ఇచ్చారు..అనంతరం శ్రీ గణేష్ మాట్లాడుతూ కంటోన్మెంట్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా నన్ను గెలిపించిన వెంటనే అభివృద్ధిలో ముందంజలో ఉంచి,ఎల్లవేళలా ప్రజల మధ్యలోఉండి సమస్యలు పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. బస్తిలలో మంచి నీటి సమస్యల గురించి తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి మంచినీటి సమస్య పరిష్కారం చేస్థానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు,కార్యకర్తలు ఓటర్లు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## టీఎస్ సెట్ 2024 నోటిఫికేషన్ విడుదల

**సికింద్రాబాద్ విశాలభారతి:** అసిస్టెంట్ ప్రొఫెసర్ , లెక్చరర్ అర్హత పరీక్ష లకు సంబంధించిన తెలంగాణ స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్ 2024 నోటిఫికేషన్ ను శనివారం ఓయూ దూర విద్య కేంద్రంలో ఉన్న టీఎస్ సెట్ కార్యాలయంలో విడుదల చేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించే సెట్ పరీక్ష నోటిఫికేషన్ ను ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొ. ఆర్. లింబాద్రి, ఓయూ వీసీ ప్రో. రవిందర్ యాదవ్, మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయ వీసీ ప్రో. గోపాల్ రెడ్డి, శాతవాహన విశ్వవిద్యాలయ వీసీ ప్రొ.ఎస్. మల్లేశ్, ఓయూ రిజిస్ట్రార్ ప్రొ. పి. లక్ష్మీనారాయణ, ఓఎస్డీ ప్రొ. రెడ్యానాయక్, సెట్ సభ్య కార్యదర్శి ప్రొఫెసర్ జి. నరేష్ రెడ్డి విడుదల చేశారు. ఆగస్టు 28, 29, 30, 31వ తేదీల్లో సెట్ పరీక్షలు నిర్వహించనున్నట్లు సభ్య కార్యదర్శి ప్రొఫెసర్ నరేష్ రెడ్డి తెలిపారు. ఈ నెల 14వ తేదీ నుంచి ఆన్ ద్వారా అప్లికేషన్లు స్వీకరించనున్నట్లు వెల్లడించారు. అభ్యర్థులు జూలై 2వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవచ్చు. అపరాధ రుసుముతో జూలై 26 వ తేదీ వరకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. ఆగస్టు 20 తేదీ నుంచి వెబ్ సైట్ ద్వారా హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకోవచ్చు అన్నారు.



## కుత్బుల్లాపూర్ లో ఇంటింటి ప్రచారంలో ఈటల

- **బిజెపికి ఓటు వేసి తనను గెలిపించాలని విజ్ఞప్తి**

**కుత్బుల్లాపూర్ ,విశాలభారతి:** మల్కాజిగిరి పార్లమెంట్ పరిధి ఉన్న కుత్బుల్లాపూర్, జీడిమెట్ల డివిజన్ లోని అయోధ్య నగర్ లో ఈటల రాజేందర్ శనివారం, ఇంటింటి ప్రచారంలో పాల్గొని భారతీయ జనతా పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అలాగే ఈటలతో పాటు బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి కలిసి గడప గడపకు వెళ్లి ఓటరు మహాశేయాలుకు విజ్ఞప్తి చేశారు.


విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సినిమా 9
www.vishalabharati.com
epaper:vishalabharati.com
ఆదివారం,
05.05.2024
హైదరాబాద్
vishalabharathi Telugu Daily



# తారక్ స్పెషల్ ట్రీట్ కోసం ఫ్యాన్స్ వెయిటింగ్!

టాలీవుడ్ లో చాలా కాలంగా ఓ కల్చర్ ఉంది. స్టార్ హీరోల పుట్టిన రోజులు వస్తే సినిమా అప్ డేట్లు అందించడం లేదా? కొత్త ప్రాజెక్ట్ వివరాలు రివీల్ చేయడం వంటివి జరుగుతుంటుంది. ఈ మధ్య కాలంలో బర్త్ డేల విషయంలో ఇది మరింత ట్రెండింగ్ గానూ మారింది. సినిమా అప్ డేట్ లేనిదే హీరో బర్త్ డేకి కిక్ రావడం లేదు. దీంతో అభిమానుల్ని దృష్టిలో పెట్టుకుని ఏదో విషయం చెప్పడం ఆనవాయితీగా వస్తుంది. ఈనేపథ్యంలో యంగ్ టైగర్ ఎన్టీఆర్ బర్త్ డే తేదీ కూడా దగ్గర పడుతోన్న సంగతి తెలిసిందే. P ఈనెల 20 న తారక్ బర్త్ డే. మరి ఈ సందర్భంగా ఏవైనా అప్ డేట్స్ ఉంటాయా? అంటే `దేవర` నుంచి అయితే కచ్చితంగా ఏదో ఒక సర్ ప్రైజ్ ఉండే ఛాన్స్ ఉంది. అక్టోబర్ లోనే ఆ సినిమా రిలీజ్ కి ఉంది కాబట్టి కచ్చితంగా అభిమానులకు బర్త్ డే ట్రీట్ ఉంటుంది. అయితే ఇంతవరకూ దానికి సంబంధించి ఎలాటి హడావుడి కనిపిం చలేదు గానీ వారం రోజులు ముందుగా చిత్ర యూనిట్ నుంచి లీకులొచ్చే అవకాశం ఉంది. మరి బాలీవుడ్ డెబ్యూ `వార్ 2` నుంచి విషయం ఏదైనా ఉంటుందా? అన్నది చూడాలి. తారక్ ఇటీవలే `వార్ 2` షూట్ లో పాల్గొన్న సంగతి తెలిసిందే. ఇందులో తారక్ రోల్ పై ర కరకాల ప్రచారాలు సాగుతున్నాయి. దీంతో అతడి లుక్ ఎలా ఉంటుంది? అని అభిమానులంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈనేపథ్యంలో బర్త్ డే సందర్భంగా ఫస్ట్ లుక్ లాంటి ట్రీట్ ఏదైనా ఉంటుందా? అని ఆశిస్తున్నారు. కానీ బాలీవుడ్ నుంచి బర్త్ డే ట్రీటులు అనేవి చాలా రేర్. పుట్టిన రోజున నాడు అభిమానుల కోసం ఫస్ట్ లుక రిలీజ్ చేయడం..టీజర్ రిలీజ్ వంటివి పెద్దగా కనిపించవు. అక్కడ కల్చర్ లో ఇది లేదు. కానీ టాలీవుడ్ లో ఉంది కాబట్టి తారక్ అభిమానుల్ని దృష్టిలో పెట్టుకుని ఫస్ట్ లుక్ సర్ ప్రైజ్ ఏదైనా ఉంటుందా? అన్నది చూడాలి. అలాగే యంగ్ టైగర్ ఈసినిమా పూర్తి చేసిన వెంటనే ప్రశాంత్ నీల్ తో పాన్ ఇండియా సినిమా కమిట్ అయి ఉన్నారు. ఆ వివరాలు కూడా ఆ రోజు వచ్చే అవకాశం ఉందని మరికొంత మంది అభిమానులు భావిస్తున్నారు. కానీ ఇది కష్టమైన పనే. ప్రశాంత్ నీల్ `సలార్ 2` పనుల్లో బిజీగా ఉన్నాడు. తారక్ సినిమా పట్టాలెక్కేది కూడా 2025 లో. అందుకు చాలా సమయం ఉంది. కాబట్టి అప్ డేట్ ఉండకపోవచ్చని మెజార్టీ వర్గం బావిస్తోంది.

# అదే నిజమైన విలాసం!



గూఢచారి, మేజర్ చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు చేరువైంది శోభిత ధూళిపాళ్ల. ఈ భామ నటించిన హాలీవుడ్ చిత్రం 'మంకీ మ్యాన్' ఇటీవలే విడుదలైంది. ఈ సినిమాలో ఆమె అభినయానికి మంచి ప్రశంసలు దక్కాయి. ఇదిలావుండగా తెలుగు ఇండస్ట్రీకి చెందిన ప్రముఖ హీరోతో ఈ భామ ప్రేమలో ఉందని ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజా ఇంటర్వ్యూలో ప్రేమ గురించి తన అభిప్రాయాన్ని వెల్లడించింది. 'ప్రేమ అద్భుతమైన భావన. మన జీవితాన్ని నడిపించే ఇంధనం. ప్రతి ఒక్కరికి కావాల్సిన నిజమైన విలాసం ప్రేమనే' అంటూ సమాధానమిచ్చింది. ఈ మాటలతో ఆమె ప్రేమాయణం నిజమే అనుకుంటున్నారు. తన కెరీర్ గురించి ఈ భామ మాట్లాడుతూ ' తెరపై నేను పోషించిన పాత్రలను చూసి నిజజీవితంలో కూడా కఠినంగా ఉంటానని చాలా మంది అనుకుంటున్నారు. కానీ అందులో నిజం లేదు. స్వతహాగా నేను సున్నిత మనస్కురాలిని. ఎలాంటి ఆర్భాటాలు లేకుండా చాలా సింపుల్‌గా ఉంటాను. ప్రతి విషయంలో ఇతరులపై ఆధారపడతాను. చిన్న ఆనందాలకు కూడా పొంగిపోతాను' అని చెప్పుకొచ్చింది.

# డబుల్ ఇస్మార్ట్ ఇంట్రస్టింగ్ అప్‌డేట్



ఎనర్జిటిక్ స్టార్ రామ్ హీరోగా డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రూపొందిన ఇస్మార్ట్ శంకర్ మూవీ వచ్చి అయిదేళ్లు కావస్తుంది. ఇస్మార్ట్ శంకర్ సూపర్ హిట్ గా నిలవడంతో పాటు రామ్ మరియు పూరికి కెరీర్ లో బూస్ట్ ఇచ్చింది. ఇన్నాళ్ల తర్వాత మళ్లీ వీరి కాంబో మూవీ రాబోతుంది. అది కూడా సీక్వెల్ అవ్వడం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఇప్పటికే ఇస్మార్ట్ శంకర్ కి సీక్వెల్ డబుల్ ఇస్మార్ట్ ప్రకటింపబడింది. షూటింగ్ కూడా ప్రారంభం అయ్యింది. తాజాగా ముంబైలో ఈ సినిమాకు సంబంధించిన కీలక షెడ్యూల్ ను ప్రారంభించినట్లుగా చిత్ర యూనిట్ సభ్యులు అధికారికంగా ప్రకటించారు. ఈ షెడ్యూల్ లో రామ్ మరియు సంజయ్ దత్ లతో పాటు ముఖ్య నటీనటులు పాల్గొనబోతున్నారు. ఈసారి రెట్టింపు వినోదాన్ని అందించే విధంగా డబుల్ ఇస్మార్ట్ ఉంటుందని యూనిట్ సభ్యులు ధీమాగా చెబుతున్నారు. యాక్షన్ తో పాటు పూరి మార్క్ టేకింగ్ తో డబుల్ ఇస్మార్ట్ ఉంటుందని యూనిట్ సభ్యులు చెబుతున్నారు. తాజాగా ప్రారంభం అయిన ముంబై షెడ్యూల్ తో సినిమా షూటింగ్ మెజార్టీ పార్ట్ పూర్తి అయినట్లుగా భావించవచ్చు. అతి త్వరలోనే సినిమా షూటింగ్ కు గుమ్మడి కాయ కొట్టడంతో పాటు ప్రమోషన్ కార్యక్రమాలు షురూ చేయాలని పూరి భావిస్తున్నాడు. Aజూన్ నెలలో సినిమాను విడుదల చేయాలని భావించినప్పటికి సాధ్యం అయ్యే పరిస్థితి కనిపించడం లేదు. సినిమా క్వాలిటీ విషయంలో రాజీ పడకుండా పూరి మేకింగ్ చేస్తున్నాడు. అందుకే విడుదల విషయంలో కాస్త గందరగోళ పరిస్థితులు నెలకొన్న మాట వాస్తవం. ముంబై షెడ్యూల్ పూర్తి అయిన తర్వాత కొత్త విడుదల తేదీని మేకర్స్ ప్రకటించే అవకాశం ఉంది. పూరితో కలిసి ఈ సినిమా ను ఛార్మి నిర్మిస్తున్నారు. మెలోడీ బ్రహ్మ మణిశర్మ ఈ సినిమా కు సంగీతాన్ని అందిస్తున్నారు. ఇస్మార్ట్ శంకర్ కి కూడా మణిశర్మ సంగీతాన్ని అందించగా ఆ మ్యూజిక్ ఆల్బం సూపర్ హిట్ అయ్యింది. డబుల్ ఇస్మార్ట్ కి కూడా మంచి మ్యూజిక్ ను మణిశర్మ ఇస్తాడని అంతా నమ్మకంగా ఉన్నారు.

# గం..గం..గణేశా సెకండ్ సింగిల్ రిలీజ్



"బేబి" వంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత యంగ్ హీరో ఆనంద్ దేవరకొండ ప్రేక్షకుల ముందుకొస్తున్న సినిమా "గం..గం..గణేశా". ప్రగతి శ్రీవాస్తవ, నయన్ సారిక హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఈ సినిమాను హైలైఫ్ ఎంటర్ టైన్ మెంట్ పతాకంపై కేదార్ సెలగంశెట్టి, వంశీ కారుమంచి నిర్మిస్తున్నారు. ఉదయ్ శెట్టి ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఆనంద్ దేవరకొండ తన కెరీర్ లో చేస్తున్న ఫస్ట్ యాక్షన్ మూవీ ఇది కావడం విశేషం. ఈ నెల 31న "గం..గం..గణేశా" సినిమాను గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈరోజు "గం..గం..గణేశా" సెకండ్ సింగిల్ 'పిచ్చిగా నచ్చాశావే' ను మల్లారెడ్డి కాలేజ్ విద్యార్థుల సందడి మధ్య రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో హీరో ఆనంద్ దేవరకొండ, హీరోయిన్ నయన్ సారిక, నిర్మాత వంశీ కారుమంచి, డైరెక్టర్ ఉదయ్ శెట్టి, మ్యూజిక్ డైరెక్టర్ చేతన్ భరద్వాజ్, నటుడు కృష్ణ చైతన్య, జబర్దస్త్ ఇమ్మాన్యుయేల్, లిరిసిస్ట్ సురేష్ బనిశెట్టి, సింగర్ అనురాగ్ కులకర్ణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మాత వంశీ కారుమంచి మాట్లాడుతూ మీ అందరినీ చూస్తుంటే నేను చెన్నైలో చదువుకున్న రోజులు గుర్తొస్తున్నాయి. ఆనంద్ దేవరకొండ మంచి ఫ్రెండ్, రియల్ లైఫ్ లోనూ హీరో. "గం..గం..గణేశా" సినిమాలో ఆనంద్ క్యారెక్టర్ మీ రియల్ లైఫ్ లో ఫ్రెండ్ క్యారెక్టర్ లా ఉంటుంది. మే 31న మీ ముందుకు వస్తున్నాం. మూవీని తప్పకుండా చూడండి. అన్నారు. దర్శకుడు ఉదయ్ శెట్టి మాట్లాడుతూ "గం..గం..గణేశా" ఒక మంచి క్రైమ్ కామెడీ మూవీ. మీరు మీ ఫ్యామిలీస్ తో కలిసి ఎంజాయ్ చేసేలా సినిమా ఉంటుంది. మా మూవీని మిస్ కాకండి. అన్నారు.



# చెమట పట్టిస్తున్న మృణాల్ అందాలు

పుష్కర కాలం క్రితం ఏ ఖామోషియాన్ అనే హిందీ సీరియల్ ద్వారా బుల్లితెరకు పరిచయం అయిన ముద్దుగుమ్మ మృణాల్ ఠాకూర్ 2014 లో విట్టిదండు అనే మరాఠి సినిమాతో వెండితెరకు పరిచయం అయ్యింది. అప్పటి నుంచి సినిమా ఇండస్ట్రీలో అడపాదడపా సినిమాలు చేస్తూనే ఉన్నా ఆశించిన స్థాయిలో గుర్తింపు రాలేదు. పదేళ్ల తర్వాత ఈ అమ్మడికి సీతారామం సినిమా తో ఒక్కసారిగా పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు దక్కింది. తెలుగు సినిమానే అయినా కూడా అన్ని భాషల ప్రేక్షకులకు మృణాల్ ను ఆ సినిమా దగ్గర చేసింది అనడంలో ఎలాంటి సందేహం లేదు. హీరోయిన్ గా మృణాల్ ప్రస్తుతం సౌత్ లో ఫుల్ బిజీ బిజీగా సినిమాలు చేస్తుంది. తెలుగు లో సీతారామం, హాయ్ నాన్న సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ విజయాలను సొంతం చేసుకుంది. ఇటీవలే విజయ్ దేవరకొండతో కలిసి ఫ్యామిలీ స్టార్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సినిమా ఫలితంతో సంబంధం లేకుండా మృణాల్ కి మళ్లీ మంచి పేరు వచ్చింది. కెరీర్ ఆరంభంలో మృణాల్ స్కిన్ షో విషయంలో హద్దులు పెట్టుకుని వ్యవహరించేది. కానీ ఇప్పుడు మాత్రం అలాంటి హద్దులు ఏమీ లేవు అన్నట్లుగా అందాల విందు చేస్తోంది. తాజాగా ఒక షో లో మృణాల్ పాల్గొని చేసిన అందాల విందుకు నెటిజన్స్ ఫిదా అవుతున్నారు. రణ యుద్ధం నడుము నాభి అందాలను చూపిస్తూ క్లీవేజ్ షో తో మృణాల్ చేసిన షో కుర్రకారుకు ముచ్చెమటలు పట్టించింది అంటూ నెట్టింట కామెంట్స్ వస్తున్నాయి. నిజంగానే ఈ ఫోటోలు చూస్తూ ఉంటే చూపు తిప్పకోలేక పోతున్నామని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం తెలుగు లో రెండు సినిమాలకు సంబంధించిన చర్చలు జరుగుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. మరో వైపు హిందీ మరియు తమిళ సినిమా ఇండస్ట్రీలో కూడా ఈ అమ్మడు సినిమాలు చేసేందుకు రెడీగా ఉంది. మొత్తానికి ఇంతటి భారీ అందాలు ఉన్నాయి కనుక కెరీర్ లో ఇంత ఆలస్యంగా అయినా మృణాల్ సక్సెస్ అయ్యి, బిజీ అయ్యిందని విశ్లేషకులు అంటున్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.